గెల్వండి రు. 12,000
నిజయవర్డ్సు నూల్ ముగింపు తేది
31-10-70 కి దాదాపు దబడినది.
—: ఎంట్రీలకు నేడే వాయండి :—
VIJAYA WORDS (2)
P. B. NO. 63 -:o:- RAJAHMUNDRY

303389

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 13—10—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 189 6 పుటలు 12 పైసలు

— విజ్ఞప్తి —
రత్తికన్నిరు నాటకము)
మా సమాజంచే పై నాటకప్రదర్శనలు కోరువారు, మా మేనేజర్ శ్రీ సి. మోహన్ దాస్‌ను యీ క్రింద తెలియ పర్చిన ఆఫీసులో కలుసుకొనగోరుచున్నాను. ఫోన్ నెం37927
నారాయణగూడ గాంధీవిగ్రహంవద్ద కమల్ నివాస్2వలంతస్తు. 3-4-741, మొదటిపీఠి, లింగంపలి హైదరాబాద్-27,
సి నాగభూషణం (స్టేజి మరియు సినీ ఆర్టిస్టు)

యు.పి.లో వీలైనంత త్వరలో ప్రజాప్రభుత్వం: గవర్నర్‌కు రాష్ట్రపతి సలహా

రాష్ట్రంలోని పరిణామాలపై గిరికి గోపాలరెడ్డి వివరణ

లక్నోకు తిరిగిరాగానే వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గవర్నర్ సంప్రదింపులు

న్యూఢిల్లీ, అక్టోబరు 12:

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి నేడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలిసికొని, రాష్ట్రంలో ఏర్పడిన ఇటీవలి పరిణామాలను వివరించారు.

రాష్ట్రంలో అవసరాన్ని మించి రాష్ట్రపతిపాలన కొనసాగకుండాను, మా మూలు రాజ్యాంగబద్ధమైన పరిపాలనా యంత్రాంగాన్ని వీలైనంత త్వరలో పునరుద్ధరింపడానికి కృషి చేయవలసిందని గవర్నర్‌కు రాష్ట్రపతి సూచించినట్లు తెలుస్తోంది.

డాక్టర్ గోపాలరెడ్డి రాష్ట్రపతితో 20 నిమిషాల పేపు సంభాషణ జరిపారు.

గవర్నర్ లక్నోకు తిరిగి రాగానే రాష్ట్రంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటుకు తాము సంప్రదించేందుకు గాను రాజకీయ పార్టీల నాయకులతో చర్చలు జరుపుతారు.

పార్టీల నాయకులతో చర్చలజరపంతరం శాసనసభలో ఎవరికి మెజారిటీ ఉందగలదని భావిస్తారో ఆయనను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానిస్తారు.

డాక్టర్ రెడ్డి నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కూడ కలిసికొన్నారు.

శ్రీ గోపాలరెడ్డి నేటి ఉదయం లక్నో నుంచి ఇక్కడికి వచ్చారు.

గవర్నర్ ఏమి చేసారో చూడాలి

ఉత్తరప్రదేశ్ ఎస్. వి. డి. నాయకుడు సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబరు 12: యు. పి. లో ప్రజాప్రభుత్వ పునరుద్ధరణ విషయంలో ఒక నిర్ణయానికి రావలసిన బాధ్యత ఇప్పుడు గవర్నరుదే అనీ, అయన ఏమి చేస్తారో చూడాలనీ యు. పి. ఎస్.వి.డి. నాయకుడు శ్రీ టి.ఎన్. సింగ్ పి.టి.ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

సంయుక్త విధాయకదళ్‌లోని అయిదు పార్టీల నాయకులు అక్టోబర్ 13 న గవర్నరును కలుసుకోగలరని, రాష్ట్ర శాసనసభలో ఎస్.వి.డి. కి గల మెజారిటీ గురించి గవర్నరుకు నచ్చచెప్పగలరని ఆయన అన్నారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి పరోక్షకమయిన కాలంలోగా గవర్నరు ఆహ్వానించక పోయినట్లయితే మీ బలాన్ని ఋజువు చేసుకోవడానికి ఎస్.వి.డి. శాసనసభ్యులందర్నీ రాష్ట్రపతి ముందు హాజరు పరచగలరా అని అడుగగా అలాంటి ప్రదర్శనల పట్ల తనకు విశ్వాసం లేదని శ్రీ సింగ్ అన్నారు.

కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ త్రిలోక్ సింగ్ చేసిన ప్రకటనను శ్రీ టి. ఎన్. సింగ్ దృష్టికి తీసుకుని రాగా, శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటుకు ఎన్నికకాకముందే కేంద్ర సమాచారమంత్రి ఎలా అయినారని, శాసనసభ్యుడు కాని శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ బిహార్ ముఖ్యమంత్రి పదవిని ఎలా స్వీకరించారని ఆయన ప్రశ్నించారు.

(శ్రీ టి.ఎన్. సింగ్ శాసనసభ్యుడు కానందువల్ల, ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినప్పటికీ శాసనసభలో సంయుక్త సమావేశంలో పాల్గొంటారని శ్రీ (త్రిలోకీసింగ్ అన్నారు)

శ్రీ టి.ఎన్. సింగ్ నేడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గిరిధర్‌లాల్, జనసంఘం నాయకుడు శ్రీ రామ్‌ప్రకాశ్, ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ శారిరామ్‌జైస్వాల్‌లనుకూడా కలుసుకొన్నారు.

వుత్తి పన్ను రద్దుచేయడానికి చరణ్‌సింగ్ ఒప్పుకున్నారా? 6½ హెక్టార్ల వరకు గిట్టుబాటుగాని కమతాలపై భూమిశిస్తు రద్దు చేయాలనే ఎస్. ఎస్. పి. ప్రధాన కోర్కెకు ఎస్.వి.డి. సమ్మతించిందా? అని అడుగగా శ్రీ సింగ్ ఈ విషయాలేవీ చర్చకు రాలేదనీ, అవసరమనుకున్నప్పుడు సమిష్టి కనీస కార్యక్రమంపై సవివరంగా చర్చలు జరుగుతాయని జవాబు చెప్పారు.

సోఫియా లోరెన్ నుంచి రు. 36 లక్షల నగలు దోపిడి

న్యూయార్క్, అక్టోబరు 12: తుపాకులు ధరించిన నలుగురు వ్యక్తులు నిన్న యిక్కడ సినిమాతార సోఫియా లోరెన్ నివాసంలోకి ప్రవేశించినప్పుడు వారు రెండు సంవత్సరాల వయస్సుగల తన కుమారునికి హాని చేస్తారేమోనన్న భయంతో ఆమె 5 లక్షల డాలర్ల (సుమారు 36 లక్షల రూపాయలు) విలువైన తన నగలను వారికి ధారాదత్తం చేసింది.

ఆ దొంగలు తలుపు కొట్టినప్పుడు తలుపు తీసిన సేవకురాలిని ఆ దొంగలు నెత్తిపై కొట్టారు. అయితే ఆఫీయా లోరెన్‌కు నుటుకు ఎలాంటి శరీర హాని జరగలేదని పోలీసులు చెప్పారు.

లోరెన్ తాజాచిత్రం సన్ ఫ్లవర్ నిర్మాత అయిన శ్రీ జోసెఫ్ లెవిన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నీకుమారుడు కార్లో జానియర్ ఉన్నాడా అని దొంగలలో ఒక వ్యక్తి అడగడంతో ఆమె ఖంగారు పడిపోయిందని చెప్పారు.

లోరెన్ పాస్‌పోర్టు, విమానం టిక్కెట్లు, దొంగలు ఎత్తుకు పోయిన నగలలో కొన్ననగలు, ఈ దొంగతనం తర్వాత కాగితం సంచిలో పెట్టి పారవేయబడి ఉండగా కొందరు కుర్రాళ్లు వాటిని కనుగొన్నారని, పోలీసులు తెలిపారు.

నగలు భీమా చేయబడలేదని, న్యూయార్క్‌లోని ఒక సంస్థ లోరెన్ నమ్మతి కోసం పంపిన నగలు కూడా అందులో ఉన్నవని, శ్రీ లెవిన్ చెప్పారు.

బెంగుళూరులో 20 మంది ఎస్.ఎస్.పి కార్యకర్తల అరెస్టు

శాసనసభా భవనం వద్ద ప్రదర్శనలు జరిపినందుకు

బెంగుళూరు, అక్టోబరు 12: 20 మంది ఎస్. ఎస్. పి. నాయకులు, కార్యకర్తలు నేడిక్కడ నినాదాలు చేసుకుంటూ, పార్టీపతాకాలు ధరించి విధాన సభలో ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు వారిని అరెస్టు చేశారు.

ఎస్. ఎస్. పి. భూమి విమోచన ఆందోళనలో భాగంగా ఈ ప్రదర్శన జరిగింది.

అరెస్టయిన వారిలో ఎస్. ఎస్. పి. నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎల్. ఎం. నిగాం, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటాచామన్, శ్రీ జె. హెచ్. పటేల్ (ఎం. పి) శ్రీ ఎం. ఎస్. రాజయ్య (ఎం. ఎల్. సి) శ్రీ వై. ఆర్. పరమేశ్వరప్ప (ఎం. ఎల్. సి) ఎస్. ఎస్. పి. కర్నాటక విభాగం అధ్యక్షుడు శ్రీ మాధవన్, శ్రీ కె. తిమ్మప్ప, శ్రీ జె. అలీ ఖాన్ ప్రభృతులు కలరు.

నేటి మధ్యాహ్నం 1 గంటకు శాసనసభ ప్రారంభమైనపుడు ఆకస్మికంగా గేటు దగ్గర ఈ ప్రదర్శకులు చేరి శాసన సభా భవనంలో బలవంతంగా ప్రవేశించడానికి ప్రయత్నించారు. అక్కడ ఉన్న సీనియర్ పోలీసు అధికారులు గేటులు మూసివేసి పోలీస్ వ్యాన్‌లో ప్రదర్శకులను ఎక్కించుకొనితీసుకు పోయారు.

—:o:—

తారకేశ్వరి సిన్హా ప్రభృతుల అరెస్టు

సుప్రీంకోర్టు ఎదుట ఇంగ్లీషు వ్యతిరేక సత్యాగ్రహం జరిపిన సందర్భంగా

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో సహా 36 మంది ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళనకారులు నేడు సుప్రీంకోర్టు వెలుపల సత్యాగ్రహం జరుపుతుండగా అరెస్టు చేయబడ్డారు.

అరెస్టు చేయబడిన వారిలో పార్లమెంట్ సభ్యుల శ్రీమతి తారకేశ్వరిసిన్హా (సంస్థా కాంగ్రెస్), శ్రీరామ గోపాల్ షాల్‌వాల్ (జనసంఘం), ఆంగ్లేజీ హటావో సేవ అధ్యక్షుడు శ్రీ సువ్వల్‌దాస్‌గుప్తా (ఎస్. ఎస్. పి.), సమాజవాదీ యువజన సభకు చెందిన కొంతమంది సభ్యులు వున్నారు.

అరెస్టయిన అయిదుగురు మహిళలలో ఒకామె చంకన బిడ్డవున్నది.

వలంటీర్లు దాదాపు గంటసేపు ఇంగ్లీషు వ్యతిరేకనినాదాలుచేశారు. నా యస్ నాల్తో హిందీయితర ప్రాంతీయ భాషల వినియోగాన్ని అనుమతించాలని వారు కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజనారాయణ (ఎస్.ఎస్.పి.) శ్రీమతి సిన్హా, శ్రీ షాల్‌వాల్ వలంటీర్ల నుద్దేశించి వినంగించారు. అరెస్టులు జరగడానికి ముందే శ్రీ రాజనారాయణ అక్కడ నుండి వెళ్లిపోయారు.

శ్రీమతి సిన్హా మాట్లాడుతూ, గడచిన వెలో శ్రీ రాజనారాయణ కేసు వివరించడానికి హిందీ తెలిసిన న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పాటుచేసి మన్నతమనిర్ణయాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి అమలుపరచలేదని, న్యాయం పాండే పాక్కాకు ఇచ్చిన రాజ్యాంగం యొక్క ఆశయానికిది విరుద్ధమని అన్నారు.

ప్రజలు తమ తమ భాషల్లో వాదించుకొనడానికి అనుమతిస్తామని హామీ ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తిని సత్యాగ్రహులు కోరారు. హైకోర్టులోతమ తమ ప్రాంతీయ భాషలను ఉపయోగించాలని, పార్లమెంటులో అనుమతించబడేఅన్ని భాషలను సుప్రీంకోర్టులో అనుమతించాలనివారు కనీసమిత్రతంలో కోరారు.

ప్రదర్శకుల తరపున ప్రతినిధులుగా ఒక రిద్దరు వస్తే వారిని కలుసుకొనగలమని ప్రధాన న్యాయమూర్తి కబురుపంపినట్లు చెప బడుతున్నది. అయితే తామందరం కలిసికట్టుగా ప్రధానన్యాయమూర్తిని కలుసుకుంటామని సత్యాగ్రహులు చెప్పుబట్టారు.

ఆ తర్వాత వారు పోలీసు వలయాన్ని చేదించడానికి ప్రయత్నించారు. వారు అక్కడ చేరడం చట్టవిరుద్ధమని మాజిస్ట్రేటు ప్రకటించి, వెళ్లిపోవడానికి వారు నిరాకరించారన్న కారణంపై వారి అరెస్టుకు ఉత్తర్వు చేశారు.

—:o:—

యు.పి.లో రాష్ట్రపతి పాలనకు కేరళలో నిరసన దినం

కొచ్చిన్, అక్టోబరు 12: ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధింపునకు నిరసనగా కేరళ అంతటా నిన్న కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ (సంస్థా) వారిచే నిరసన దినంగా పాటించబడింది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చర్యల విషయంలో ప్రజాస్వామ్యం కాపాడుకునే ప్రజల ఆకాంక్షలతో సంబంధం లేకుండా వక్రంలో దేశం స్వేచ్ఛకే ముప్పు వాటిల్లగలదని గత రాత్రి జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ టి. ఎన్. జోయ్ హెచ్చరిక చేశారు.

సోషలిజం, ప్రగతిశీల విధానాల పేరుతో దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు ప్రధానమంత్రి శ్రీమతిగాంధి పాల్పడుతున్నారనీ, ప్రధానమంత్రి నాయకత్వపు కమ్యూనిస్టు పార్టీ (సి. పి. ఐ.) ప్రాబల్యత క్రింద కమ్యూనిస్టు పార్టీ అదుపులోకి వస్తోందనీ ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉపరంగ సభలు జరిపి యు. పి. వ్యవహారాలలో శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన ప్రజాస్వామ్య విరుద్ధ వైఖరిని గురించి తీవ్రంగా వక్తలు విమర్శించారు అని రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. రామన్ తెలియచేశారు.

నగరంలో అనేకచోట నల్లజెండాలు ఎగురవేయబడినవి.

—:o:—

జగ్జీవన్‌రాంకు పాట్నాలో ఘనస్వాగతం

పాట్నా, అక్టోబర్ 12: కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్, మంగళవారం పాట్నా నుంచి ఇక్కడ ప్రారంభం అవుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశాలకు అధ్యక్షత వహించడానికి నేటి సాయంత్రం ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు. పాట్నా పౌరులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికి స్వాగతించారు.

పట్నాలో ఎండ మండుతూ ఉన్నప్పటికీ వేలాది మంది స్త్రీలు, పురుషులు, పిల్లలు ఆయనతో కరచాలనం చేయడానికి ఆయన వద్దకు పరుగులు తీసారు. పార్టీ పతాకాలతో అలంకరించబడిన కారులో ఆయన ఎయిర్‌పోర్టు నుండి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఆధ్వర్యంలో ఊరేగింపుగా ప్రస్థానించడం జరిగింది.

[illegible] తమంత తాముగా శ్రీ సింగ్‌ను [illegible] 75 నిముషాలపాటు ఆయనతో చర్చలు జరిపారు. మర్యాద లాంఛనంగా ఈ సమావేశం జరిగింది. వారు ప్రధానంగా పార్టీ [illegible] గురించి చర్చించుకున్నప్పటికీ [illegible] భారత్ సంబంధాలను గురించికూడా [illegible]గా ప్రస్తావించడం జరిగింది.

[illegible] భారత్, చైనాలకుచెందిన యిద్దరు సీనియర్ [illegible]ధికారులు, ఒక పరాయిదేశంలో కలుసుకోవడం చాలా సంవత్సరాలుగా జరుగలేదు.

చైనా రాయబారి యిక్కడకు వచ్చి మూడు [illegible] పూర్తి కాలేదు. సంవత్సర కాలంగా [illegible]లో చైనా రాయబారి లేడు.

చీనా, భారతదేశాల మధ్య దవుత్య సంబంధాలు చెడుతూ వైఖరి నడలి పోతున్నదనడానికి ఈ సమావేశం మరొక దృష్టాంతరమని పరిశీలకులు తెలుపుతున్నారు. దవుత్య సంబంధాల విషయంలో కొద్దిపాటి సామరస్యం యిటీవల ఢిల్లీ, యిరోలలో గోచరించింది.

ఆయదేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడానికి మార్గాలను అన్వేషించే లక్ష్యంతో ఈ సమావేశం జరుగుతే పోయినప్పటికీ, ఉభయ దేశాల మధ్య చిరకాలంగా ఉన్న ప్రాదేశిక వివాదాలు పరిష్కరించే అర్థవంతమైన సంభాషణ విషయంలో న్యూఢిల్లీ, పెకింగ్ వైఖరులు భవిష్యత్తులో తెలుసుకొనడానికొక అవకాశంగా భావించవచ్చునని పరిశీలకులు అన్నారు.

రెండు పెద్దదేశాలు, పరస్పర గౌరవం ప్రాతిపదికగా పాత సంబంధాలను పునరుద్ధరించుకోగలగాలని చైనా రాయబారి నిన్నటి సభలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

కైరోలో భారత్‌చైనా రాయబారుల చర్చలు

చీనా రాయబారి కోరికపై సమావేశం

కైరో, అక్టోబరు 12: కైరోలో చీనా రాయబారి శ్రీ చాంగ్ పేపెన్, భారత రాయబారి శ్రీ జి. పి. బహదూర్‌సింగ్‌ను నిన్న ఇక్కడ కలుసుకున్నారు.

శ్రీ రాయ్ తమంత తాముగా శ్రీ సింగ్‌ను కలుసుకుని, 75 నిముషాలపాటు ఆయనతో చర్చలు జరిపారు. మర్యాద లాంఛనంగా ఈ సమావేశం జరిగింది. వారు ప్రధానంగా పార్టీ [illegible] గురించి చర్చించుకున్నప్పటికీ [illegible] భారత్ సంబంధాలను గురించికూడా [illegible]గా ప్రస్తావించడం జరిగింది.

[illegible] భారత్, చైనాలకుచెందిన యిద్దరు సీనియర్ [illegible]ధికారులు, ఒక పరాయిదేశంలో కలుసుకోవడం చాలా సంవత్సరాలుగా జరుగలేదు.

చైనా రాయబారి యిక్కడకు వచ్చి మూడు [illegible] పూర్తి కాలేదు. సంవత్సర కాలంగా [illegible]లో చైనా రాయబారి లేడు.

చీనా, భారతదేశాల మధ్య దవుత్య సంబంధాలు చెడుతూ వైఖరి నడలి పోతున్నదనడానికి ఈ సమావేశం మరొక దృష్టాంతరమని పరిశీలకులు తెలుపుతున్నారు. దవుత్య సంబంధాల విషయంలో కొద్దిపాటి సామరస్యం యిటీవల ఢిల్లీ, యిరోలలో గోచరించింది.

ఆయదేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడానికి మార్గాలను అన్వేషించే లక్ష్యంతో ఈ సమావేశం జరుగుతే పోయినప్పటికీ, ఉభయ దేశాల మధ్య చిరకాలంగా ఉన్న ప్రాదేశిక వివాదాలు పరిష్కరించే అర్థవంతమైన సంభాషణ విషయంలో న్యూఢిల్లీ, పెకింగ్ వైఖరులు భవిష్యత్తులో తెలుసుకొనడానికొక అవకాశంగా భావించవచ్చునని పరిశీలకులు అన్నారు.

రెండు పెద్దదేశాలు, పరస్పర గౌరవం ప్రాతిపదికగా పాత సంబంధాలను పునరుద్ధరించుకోగలగాలని చైనా రాయబారి నిన్నటి సభలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

పాట్నాకు ప్రధాని రాక

విమానాశ్రయంలో ఘనస్వాగతం

పాట్నా, అక్టోబరు 12: దేశంలో ఆర్థికంగా మార్పులు తెచ్చే పోరాటాన్ని మనమిప్పుడు కొనసాగించవలసి వుంది. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో బీహార్ ప్రజలు అగ్రగాములుగా నిలిచారు. ఇప్పుడు జరిగే పోరాటంలో కూడా వారు నా వెంట వుండగలరనే ఆశిస్తున్నాను అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిచ్చట విమానాశ్రయంలో చేరిన పెక్కుమందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

మంగళవారం మంచి ఇక్కడ జరగనున్న కొత్తకాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. సమావేశాలలో పాల్గొనడానికిగాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి సాయంకాలం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

వీటా విమానాశ్రయంలో ఆమెకు గవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో, ముఖ్యమంత్రి శ్రీ దరోగాప్రసాద్‌రాయ్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ, కేంద్రమంత్రులు శ్రీ బి. ఆర్. భగత్, ఎన్. ఎన్. మిశ్రా ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఢిల్లీనుంచి ఆమె వెంట విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కూడా అదే విమానంలో వచ్చారు.

విమానాశ్రయం నుంచి ముఖ్యమంత్రితోను, మంత్రి శ్రీ భగత్‌తోను కలిసి ఆమె రాజభవన్‌కు వెళ్ళారు.

—:o:—

హైదరాబాద్, అక్టోబర్ 12: డాక్టర్ బి. రామేశ్వరరావు, రాష్ట్ర కుటుంబ నియంత్రణాధికారి, పోర్టు ధర్మసంస్థ గ్రాంటు క్రింద అమెరికాలో 12 వారాలు కుటుంబనియంత్రణ నిర్వహణ పద్ధతులపై శిక్షణకుగాను వెళ్లారు. ఆయన నవంబరు బాధ్యతలను డాక్టర్ ఎస్. హెచ్. పాస్సన్ హైదరాబాద్‌లోని ప్రిన్సిపల్, రీజినల్ కుటుంబ నియంత్రణాధికారికి అప్పగించారు.

ప్రధాన మంత్రి పాట్నా ప్రయాణం

హైదరాబాద్, అక్టోబర్ 12: ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి 13వ తేదీనుంచి పాట్నా వెడతారు. 15వ తేదీకి వచ్చి, ఆ మరునాడు హైదరాబాదుకు వస్తారు.

తూర్పు జర్మనీ ట్రాన్సిట్ స్థితి

—రాష్ట్రమంత్రి వివరణ

ఆంధ్రప్రతినిధి

హైదరాబాదు, అక్టోబరు 12: తూర్పు జర్మనీ సన్నయి చేసిన ట్రాక్టర్లు అధ్వాన్నంగా పని చేస్తున్న విషయాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తేవడం జరుగుతున్నదని రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమలమంత్రి శ్రీ రామచంద్రరావు కల్యాణి నేడిక్కడ తెలియజేశారు.

ఒక రాజకీయ ఒప్పందాన్ని అనుసరించి భారత దేశానికి తూర్పు జర్మనీ ప్రభుత్వం కొంత కాలంగా ట్రాక్టర్లు సరఫరా చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వినియోగం కోసం రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థకు ఇప్పటికి 416 ట్రాక్టర్లు వచ్చాయి. ఈ సంస్థ 160 ట్రాక్టర్లను ఇప్పటి వరకు అమ్మడం జరిగింది.

మంత్రి శ్రీ రామచంద్రరావుకల్యాణి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇప్పటి వరకు అమ్మిన 160 ట్రాక్టర్లలో 71 ట్రాక్టర్లు సరిగా పని చేయడం లేదని రైతులు ఫిర్యాదు చేశారని వాటిని తూర్పు జర్మనీనుంచి కొందరు నిపుణులు ఇక్కడికి వచ్చి మరమ్మతు చేసి వెళ్లిన తర్వాత మరిన వాటిలో 50 ట్రాక్టర్లు మరకు చెడిపోవడం కూడా జరిగిందని అన్నారు. కొందరు రైతులు ఇందువలన తమకు కలిగిన నష్టాన్ని చెల్లించవలసిందని న్యాయవాదుల ద్వారా తాఖీదులు పంపారని కూడా ఆయన అన్నారు. ఈ పరిస్థితినిఅంతటినీ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని ఇంతవరకు దురదృష్టవశాత్తు కేంద్రం నుంచి జవాబు ఏమీ రాలేదని ఆయన చెప్పారు. ఈ లోగా తూర్పు జర్మనీ వారు ట్రాక్టర్లలో కీలకమైన ఒక కొత్త యంత్రాన్ని పంపారని ఇప్పుడు వున్న యంత్రాల స్థానే ఈ యంత్రాలు బాగా పని చేయగలవు అనే నమ్మకం కుదిరితే అటువంటి యంత్రాలు కొన్ని సంపగలమని తూర్పు జర్మనీ తెలియజేసిందని, అందువలన నమూనాగా సంపిన యంత్రాన్ని పరీక్ష చేయడం జరుగుతున్నదని మంత్రి వివరించారు.

కావేరీ నదీజలాల సమస్య

తిరిగి మద్రాసులో చర్చలకు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 12: కావేరినదీజలాల పంపిణీ సమస్యపై తమిళనాడు, మైసూరు, కేరళ ప్రతినిధులు నేడిచ్చట మూడున్నర గంటలసేపు చర్చలు జరిపిన పిమ్మట ఈ సమస్యపై ఈ నెల 27న మద్రాసులో తిరిగి సమాలోచనలు కొనసాగించాలే నిర్ణయానికి వచ్చారు.

భారత్, బల్గేరియా ట్యునీషియాల వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబరు 12: భారత్, బల్గేరియా ట్యునీషియా దేశాలు రు. 1 కోటి 50 లక్షల మేరకు త్రైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నవి.

దాని ప్రకారం, భారత్ ట్యునీషియాకు తేయాకు ఎగుమతిచేస్తుంది.

ట్యునీషియామంచి బల్గేరియాకు రాతి భాస్వరం ఎగుమతి జరుగుతుంది. బల్గేరియా నుంచి యూరియా భారత్‌కు ఎగుమతి చేయబడుతుంది. అక్టోబరు 10 వ తేదీన తుత్తునాగం (జింక్) కి సంబంధించిన ఖరారు నామా కూడా ఒకటి కుదుర్చుకొనటం జరిగినట్లు ఇక్కడకు అందిన అధికార వార్తలు తెలియజేస్తున్నవి.

కొత్తకాంగ్రెస్, వివిధపక్షాలఫ్రంట్ ఏర్పాటుకు ఇదితరుణం కాదు

ప్రభుత్వ విధానాలలో ప్రధానమైన మార్పులు రావాలని యంగ్‌టర్కులకు డాంగే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 12: కొత్తకాంగ్రెస్ సహా అన్ని ప్రజాస్వామిక, వామపక్షాల ఐక్య సంఘటన ఏర్పాటును గురించి సాగుతున్న ప్రసంగం ప్రస్తుత పరిస్థితులకు తగినట్టిది కాదని, మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు కొత్తకాంగ్రెసులోని యంగ్‌టర్కులకు తెలియజేశారు.

ప్రభుత్వ ప్రవర్తనలో విధాన సంబంధమైన ప్రధానమైన మార్పులు జరిగితే తప్ప, అలాంటి ఐక్య సంఘటన సాధ్యంకాదని, ఆయన శ్రీయుతులు చంద్రశేఖర్, అర్జునఅరోరా, చంద్రజిత్ యాదవ్‌లకు వ్రాసిన లేఖల్లో పేర్కొన్నారు.

ఇటీవల కేరళ మధ్యంతర ఎన్నికలలో జరిగినట్లుగా వామపక్ష, ప్రజాస్వామికశక్తులతోకొత్త కాంగ్రెస్ చేతులుకలపాలని కొత్తకాంగ్రెసులోని యంగ్‌టర్కులుసహా, తీవ్రవాదులందరూకోరుతున్నారు.

కనీసం శ్రామికవర్గం, రైతాంగానికి సంబంధించినూసినా యిలాంటి ఐక్య సంఘటన అనేది సమస్యేనదిగా, నిజానికి నోనికరంగా కనిపిస్తున్నదని, శ్రీ డాంగే తమలేఖలో పేర్కొన్నారు.

కొత్తకాంగ్రెస్‌పార్టీ, దానిమంత్రివర్గాలు యీ నాడు కూడా శ్రామిక వ్యతిరేక చట్టాలను నిబంధనలను బలపరుస్తున్నవనీ, ఆయన అన్నారు. శ్రీమతి గాంధి నాయకత్వానికి తిరుగులేదని చెప్పబడుతున్న కేంద్రంలోకూడా శ్రామికుల ప్రతిఘటనవల్ల మార్పు తప్పనిసరి అయితేతప్ప శ్రామిక వ్యతిరేక విధానాలే ప్రభుత్వ ప్రవర్తనకు ప్రాదులంగా ఉంటున్నాయని ఆయన చెప్పారు.

భూసంస్కరణలను గురించి ప్రధాని చేసిన కొద్దిపాటి ప్రతిపాదనలను కూడా ముఖ్యమంత్రులు ఎంతో తీవ్రంగా వ్యతిరేకించారు చూస్తే భూస్వాములైన ఈ పెద్దలతో పొత్తునుంచి వామపక్ష, ప్రగతిశీలశక్తులు ఏమి ఆశించవచ్చునో అర్థమవుతున్నదని శ్రీ డాంగే పేర్కొన్నారు.

కొత్తకాంగ్రెస్ కార్యవర్గం తన క్రిందటి సమావేశంలో రాజకీయ, ఆర్థిక పరిస్థితి తీర్మానంముసాయిదాను గురించి చర్చించినప్పుడు యంగ్‌టర్కుల ఈ పొత్తు సమస్యను ప్రస్తావించి, తమ అభిప్రాయాలతో ఒక పేరాగ్రాఫ్‌ను ఆ తీర్మానం ముసాయిదాలో పొందపరచాలని కోరారు.

అయితే రాష్ట్రాల పరిస్థితి విభిన్నంగా వుంటుంది గనుక కేరళ పద్ధతి, జాతీయ స్థాయిలో మంచిది కాజాలదని వాదిస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీ జగజ్జీవనరామ్ ఈ సూచనను తోసివేశారు.

హైదరాబాదు, అక్టోబరు 12: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కెట్ సింగ్ రాథోర్ 18 తేదీన బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చి 20వ తేదీన బెంగాలూరు వెడతారు.

పాక్‌కు రష్యన్ మిగ్ విమానాలు

ఇండోనీసియా నుంచి

జకర్తా, అక్టోబరు 12: ఇండోనీసియా తన ఆరు రష్యన్ మిగ్ ఫైటర్ విమానాలను పాకిస్తాన్‌కు యిచ్చి దాని నుంచి ఆరు సూపర్ సోనిక్ స్టీలెస్ విమానాలను పొందిందని స్వతంత్ర దినపత్రికి మెర్డేకా నేడు వెల్లడించింది.

డాక్టర్ సుకర్నో అధ్యక్షుడుగా ఉన్నప్పుడు మాస్కో, తూర్పు ఐరోపా దేశాల 200 విమానాలను ఇండోనీసియాకు విక్రయించాయి. 1966లో డాక్టర్ సుకర్నో పతనానంతరం నడుగుగా సొమ్ము చెల్లిస్తే మిగతా ఈ విమానాలకు విడిభాగాలు సమకూర్చడానికి రష్యా నిరాకరించింది.

ఈ విమానాల మార్పిడి తనకు తెలియదనీ పాక్ దవుత్య ప్రతినిధివారికి చెందిన ఒకరు చెప్పారు.

పాకిస్తాన్‌నుంచి బహుమతిగా సూపర్ సోనిక్ స్టీలెస్ విమానాలు ఇండోనీసియాకు గత శీతాకాలంలో ఇచ్చినమాట నిజమని అంగీకరించారు.

—:o:—

ఇండికేట్, సిండికేట్ పొత్తులవల్లప్రమాదం: మార్క్సిస్టుపార్టీ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 12: మన దేశంలో అసలైన ప్రజాస్వామ్య, సోషలిస్టు ఉద్యమానికి ఒక ప్రక్క సిండికేట్ పొత్తు, మరో ప్రక్క ఇండికేట్ పొత్తు ప్రమాదకారిగా పరిణమించాయని ప్రజాస్వామ్య పార్టీలను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది

ఈ పార్టీ కేంద్ర సంఘం నాలుగు రోజుల సమావేశం అనంతరం నిన్న కేర

పాలసీ పోయింది

ఎల్. ఐ. సి ఆఫ్ ఇండియా
డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం

మచిలీపట్నం డివిజనల్ ఆఫీసుచే శ్రీ ఎస్. పి. ఎస్. ప్రసాదరావు (సిటినైట్స్, పోస్టు ఆఫీసురోడ్, గుడివాడ) గారి జీవితము పై జారీ చేయబడిన నెం. 36333921 రు పాలసీపోయినట్లు నోటీసువచ్చినందు యీతేదీ నుండి నెలలోగా ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీ జారీ చేయుదుము.

(సం) డివిజనల్ మేనేజర్
తేది. 12.10.1970 మచిలీపట్నం.

1956 కంపెనీల వ్యవహారములోనూ మరియు
ఉరవకొండ బస్ సర్వీస్ ప్రైవేటు లిమిటెడ్ (లిక్విడేషన్‌లో వున్నది) విషయములోనూ

అమ్మకపు ప్రకటన

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లోని హైకోర్టుల ధర్మాసనం కంపెనీ పిటిషన్ నెం. 4/69లో 5—9—1970 మరియు 18—9—70 తేదీలలో కంపెనీ దరకాస్తు నెం. 82/70 మరియు 97/70లో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారము పై పేరుగల కంపెనీకి చెందిన ఆస్తులను అనగా బాల్‌బేరింగులు, స్క్రూలు, డైనమోబుషస్ ఇతర మోటారు వాహనముల విడిభాగములను టాం నెం. 14—1—87, మెయిన్‌బజార్, వానవిగుడిపీఠి, ఉరవకొండ నందుఒకేలాటగా విక్రయించుటకు ఈక్రింది వంతకవుదారులకి అనుమతి యివ్వడమైనది. సదరు ఆస్తులను 26—10—1970తేదీన ఉ 11 గం. నుండి మ. 3 గంటలలోపు విక్రయించబడును. సదరు ఆస్తులను ఆసక్తి గల కొనుగోలుదార్లు సదరు పేర్కొన్న ప్రదేశములో 24, 25 అక్టోబరు 1970 తేదీలలో ఉ 11 గంటల నుండి మ. 3 గంటల వరకు తనికీ చేసుకొనవచ్చును.

(సం.) ఎన్. సత్యనారాయణ
లీగల్ అసిస్టెంట్ & ఏజంటు
to అఫీషియల్ లిక్విడేటర్.
ఆఫీస్ ఆఫ్ అఫీషియల్ లిక్విడేటర్,
హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
3—4—854, పర్కత్‌పురా,
హైదరాబాదు.

టెక్నికల్ ట్రైనింగ్

టెలిఫోన్, టెలిగ్రఫీ, వైర్‌లెస్ అవలేటరులుఉద్యోగములకు ట్రయినింగుపొందుటకుఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయుము. 60రు. వరకు స్కాలర్‌షిప్పులు గ్రాంటుచేయబడినవి. B. T. & T. T. College Guntur-2 (Govt. Regd.)

ఉచితము ఉచితము

తెల్లమచ్చలు

మీరు తెల్ల మచ్చలు లేదా ఎలాంటి చర్మ వ్యాధితోగా బాధ డు గాంచి, చింతపడవద్దు, మీరు మా "కిల్‌కుమల్‌బుస్" సీసా ఒకటి ఉచితంగా పొంది రోజులోగా మేలు పొందండి.

Jawahar Chikitsa Kendra
P. O. Katrisarai (Gaya)

టైపింగ్

రేడియోమెకానిక్స్, టెలిఫోను, వైర్‌లెస్ & సిగ్నలర్స్ A. S. M. లకు ఉద్యోగములకు ట్రైనింగ్‌ఇవ్వబడును వివరములకు రు. 1.00 M.O.తో 2వోట్లనుండిఉచితమేమలుపొందండి. I. T. T. College (Recognised) 4/19th. Brodipet. Guntur-2. or 14/69H No Nandyal. Karnool(Dt)

రాఫిల్ టిక్కట్లు

దీపావళి గొప్ప బహుమతులు హరియానా 4 సిరీస్‌లకు రు. 9—25, మైసూరు 15 సిరీస్‌లకు రు. 16—50, యు.పి. 4 సిరీస్‌లకు 5—25. మహారాష్ట్ర 5 సిరీస్‌లకు రు. 6—25, కేరళ 5 సిరీస్‌లకు రు. 6—50 తమిళనాడు 4 సిరీస్‌లకు రు. 5—25, పై ఆరు రాష్ట్రముల 37 టిక్కెట్లు రు. 40/- (పోస్టేజి ఉచితం) మరియు 16 రాష్ట్రములలో 16 టిక్కెట్లు రు. 17—50. M.O. చేయువారికిరిజిస్ట్రరుద్వారా పంపబడును. ఒక టిక్కెట్టు రు. 1—30 హరియానా మాత్రము రు. 2—30 (C.O.P. ద్వారా.
R. Lakshmi, Cuddapah (A. P.)

విజయవాడ మద్రాసు కోచి రద్దు

విజయవాడ చేంబర్ కామర్సు నిరసన

విజయవాడ, అక్టోబరు 12: విజయవాడ నుండి మద్రాసు వెళ్లే 34 మైలురాళ్ళతో నడుపబడుతున్న సెకండ్‌క్లాస్ హాల్టుగా రద్దుచేయటం అన్యాయమని, దాన్ని వెంటనే పునరుద్ధరించవలసిందిగా కోరుతూ విజయవాడ చేంబర్స్‌ఆఫ్ కామర్సు వారు రైల్వే బోర్డు అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపత్రం కాపీని దక్షిణ మధ్యరైల్వే మండల జనరల్ మేనేజరుకు కూడా పంపారు.

అనేక సంవత్సరాల ఆందోళన అనంతరం ప్రదేశపెట్టబడిన యీ కోచిని స్థానికరైల్వే వినియోగదారులు మరియు సంఘానికి, జనరల్ డివిజనల్ స్టేషన్ మరియు సంఘాలకు తెలియకుండానే యీ కోచ్‌ని రద్దు చేయడం జరిగిందని ఆ విజ్ఞప్తిపత్రంలో పేర్కొనబడింది.

ఈ విషయాన్ని వివరించి రెక్కలు సేకరించిన వెంటనే ఎంతమంది యీ కోచ్‌లో ప్రయాణం చేస్తున్నారో యిది అందరికి ఎంతగా వినియోగపడుతుందో అర్థమవుతూ వున్నారు.

ఈ 3,4 మైలురాళ్ళు విజయవాడ వచ్చే టప్పటికి ఎంతో క్రిక్కిరిసి వుంటుందని చేదేప్రయాణీకుడు యిక్కడ నుండి మద్రాసు ప్రయాణం చేయటానికి ఇష్టపడే ఎక్కువ కష్టసాధ్యం అన్నారు.

సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కూడా చాలా క్రిక్కిరిసివుండటమే కాక టిక్కెట్టు ఛార్జి కూడా ఎక్కువలని, అందువల్ల అందరికీ ఎంతోలాభ సరంగావున్న యీ కోచ్‌ని వెంటనే మరల ప్రవేశపెట్టాలని వారు కోరారు.

బాగ్దాద్‌కు మళ్ళించిన విమానంలో ఉద్యోగికి తుపాకీ గాయాలు

పెట్రోస్, అక్టోబరు 12: ఇరానియన్ విమానం బోయింగ్ 727 నొకదానిని ముగ్గురు యువకులు తుపాకీలతో బెదిరించి కువైట్‌కుపోయే మార్గంలో పట్టుకుని బాగ్దాద్‌కు మళ్ళించారు. వారు ఈ ప్రయత్నంలో ఒక స్టీవర్డ్‌పై కాల్పులు జరిపారు. ఆ వైమానికోద్యోగికి ఛాతీపై గాయాలైనాయి.

బాగ్దాద్ విమానం దిగిన తరువాత చివరికి వారి ముగ్గుర్ని ఇరాక్ భద్రతాదళాలునిన్న పట్టుకున్నారు. విమానంనుంచి తరలించబడ్డది.

హోమియోపతి

హోమియోపతి వైద్యము పోస్టుద్వారా నేర్పబడును. పిమ్మట ఉన్నతమైనM.D.H Diploma యివ్వబడును. మంచి భవిష్యత్తు కలదు. ఉచిత ప్రాస్పెక్టస్‌కై వెంటనే దరఖాస్తు చేయండి. Premier HomeopathicMedicalCollege. 184, Sector 19-A, Chandigarh భారతదేశంలో మిక్కిలి పెద్ద కళాశాల.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు

టెండరు నోటీసు

"డి—3 ప్రాంతమును ఆస్ఫాల్టింగ్ చేయుటకున్న పీటిచే చుట్టబడిన మెకాడమ్ యేర్పాటు చేయుటకున్న" అనుభవము గలిగిన కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ: రు. 20,264. సదరు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారివద్ద 23—10—70 తేదీ సా॥ 3—00 గంటల వరకు అందుకొనబడి, అదే రోజు సా॥ 3—05 గంటలకు టెండరు కమిటి వారిచే హాజరయిన టెండరర్ల సమక్షమున తెరువబడును.

2. టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు కావలసినవారు టెండరు సెట్టు ఒకటికి రు. 10/- (పది రూపాయలు మాత్రం)వంతున పైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ (రెవిన్యూ అర్నింగ్ విభాగం) వారికి ఆఫీసు పనిచేయు యేదినము వందైనను లోపముగా చెల్లించవలెను. పైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ వద్దనుండి పొందిన రశీదును టెండరు ఫారములు వగైరా కొరకువంపు దరఖాస్తులోపాటు జతపర్చి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి దాఖలు చేయవలెను. దరఖాస్తు నందు స్పష్టముగా (i) డబ్బు డిపాజిటు చేసియున్న పనిపేరు (ii) టెండరుపెట్టదలచిన కంట్రాక్టరు పేరు (iii) కంట్రాక్టరు అడ్రసు తెలుపవలెను.

3. టెండరు ఫారముల ఖరీదును మనియార్డరుద్వారా పంపువారు. తమకు యే పని యొక్క టెండరుఫారములు కావసినది స్పష్టముగా ఎం. ఒ. కూపనులో తెలుపవలెను. అట్లు చేయకున్నచో, టెండరు ఫారముల పంపబడకపోవచ్చును. అందుకై పోర్టుట్రస్ట్ యిట్టి బాధ్యత వహింపదు.

4. టెండరుదారు గడచిన నూడు యేండలోగా ఇటువంటి పనులు రు. 20,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన ఋజువును టెండరు ఫారముకొరకు పంపు దరఖాస్తులోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు. మరియు డబ్బు వాపసు చేయబడదు.

5. పైన నివరించిన నిబంధనలు వున్నప్పటికిని యే కారణముతెలుపక యే దరఖాస్తు వారుకుగాని టెండరు ఫారములు జారీచేయక పోవుదల చేయు అధికారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రిజర్వు చేసికొనియున్నారు.

కె. మంగయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

అస్సాంలో మరొక నూనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు

కేంద్రప్రభుత్వం ప్రకటన: పెట్రో కెమికల్స్ ఉత్పత్తికికూడా వీలు: రాష్ట్రప్రభుత్వం అసమ్మతి

చమురును శుద్ధిచేయడానికి పెట్రోలియం ప్రాతిపదికగా రసాయనాలను ఉత్పత్తి చేయడానికి అస్సాంలోని బోన్‌గాయ్‌గావ్ వద్ద నూరుకోట్ల రూపాయలతో ఒక కర్మాగారాన్ని స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని నిన్నక్కడ ప్రకటించారు. అయితే కర్మాగారం ఉత్పత్తి పద్ధతి పట్ల అస్సాం ప్రభుత్వ ప్రతినిధులు వెంటనే అసమ్మతిని వ్యక్తం చేశారు.

అస్సాం మంత్రులు శ్రీ కె. పి. త్రిపాఠీ, శ్రీ విశ్వదేవ్‌వర్మలతో నిన్న సాయంకాలం ఇక్కడ జరిపిన సమావేశంలో కేంద్రమంత్రి డాక్టర్ త్రిగుణసేన్ కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలధికారులుకూడా పాల్గొన్న యీ సమావేశం గంటన్నర సేపు జరిగింది.

మనం ఏకీభవించలేకపోయాము అని డాక్టర్ త్రిగుణసేన్ చేసిన వ్యాఖ్యతో ఈ సమావేశం ముగిసింది. ప్రధానమంత్రి గత ఏడాది డిసెంబర్‌లో చేసిన ప్రకటనను పురస్కరించుకొని సాలుకు 10 లక్షల టన్నుల చమురుశుద్ధి స్థోమతు ల కర్మాగారాన్ని పోలియురా నారా తయారీ కర్మాగారాన్ని అస్సాంలో నెలకొల్పాలని కేంద్రం ప్రతిపాదించింది. అయితే ఈ చమురుశుద్ధి కర్మాగారంలో వచ్చే ఎల్. ఎస్. హెచ్. ఎస్. (గంధకం సంబంధమైనది) అనే పదార్థాన్ని ఎరువుల తయారీ కోసం సింధ్రి కర్మాగారానికి సరఫరా చేయాలని కేంద్రం కోరుతోంది. ఈ అంశానికి అస్సాం ప్రతినిధులు ఒప్పుకోలేదు. ఎల్.ఎస్. హెచ్. ఎస్. పదార్థాన్ని అస్సాం కర్మాగారంలోనే నైలాన్, కృత్రిమ రబ్బరు వంటి పెట్రో కెమికల్ వస్తువుల తయారీకి ఉపయోగించాలని, అస్సాంలోగాని బయటగాని ఉన్న మరో కర్మాగారానికి ఆ పదార్థాన్ని తరలించరాదని వారు వాదించారు.

నిష్పాక్షికంగా వ్యవహరించండి

రాష్ట్రపతికి బి.కె.డి. ఎం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: రాష్ట్రపతి ఏ పార్టీకి చెందని వ్యక్తిగా వ్యవహరించాలనీ, యు.పి. లో ప్రభుత్వం ఏర్పాటునకు సంయుక్త విధాయక దల్‌ను పిలువవలసిందిగా రాష్ట్ర గవర్నర్‌ను ఆదేశించాలని భారతీయ క్రాంతిదల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రిలోనూ నలుగురు బి.కె.డి.కి చెందిన పార్లమెంటు సభ్యులు నిన్న రాష్ట్రపతి శ్రీ గిరికి లేఖ వ్రాశారు.

తమకు అందిన సమాచారం ప్రకారం దల్‌లోని అయిదు పార్టీలు ఏ కార్యక్రమం ప్రాతిపదికగా పొత్తు కుదుర్చుకున్నవో తెలువవలెనని రాష్ట్ర గవర్నర్ వారిని కోరబోతున్నట్లు తెలిసిందనీ, కేంద్రం ఒత్తిడి ఫలితంగానే గవర్నర్ యీ చర్య తీసుకొంటున్నట్లు తెలిసిందనీ వారు తమ లేఖలో పేర్కొన్నారు.

ఇటువంటిదే జరిగితే రాష్ట్రంలో రాజకీయ అరాచక పరిస్థితి ఏర్పడగలదని వారు పేర్కొంటూ యిప్పటికైనా సరే రాష్ట్ర పరిస్థితిని చక్కబెట్టడానికి చర్య తీసుకొనవలసిందిగా వారు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

రైల్వే ఉద్యోగుల వేతనాలు

పీటర్ ఆల్వారెస్ సూచన

విజయవాడ, అక్టోబరు 12 రైల్వే ఉద్యోగుల వేతనాలు, రైల్వే ఆదాయం, బిపిఎంపరిపన్నుపుల ధరలు యీ మూడింటిని సమన్వయం చేయటానికి ఒక కమిటీని యు మించాల్సిన అవసరాన్ని అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య నాయకులు శ్రీ పీటర్ ఆల్వారెస్ నిన్న యిక్కడ సూచించారు.

రైల్వే ఉద్యోగుల తరపున రైల్వే బోర్డుకు సమర్పించిన మెమొరాండం ఉత్తమోత్తమైనదని రైల్వే ఉద్యోగులందరు దానిని బలపరచాలని ఉద్బోధించారు.

అఖిలభారత రైల్వేలో ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధి వర్గం రైల్వే మంత్రి శ్రీ నందాను అక్టోబరు 7వ తేదీన కలుసుకుంటుందనిఅప్పుడు రైల్వే ఉద్యోగులకు సంబంధించిన అన్ని విషయాలు సాకల్యంగా చర్చించబడగలవని శ్రీ ఆల్వారెస్ చెప్పటం తెలియ జేశారు.

రైల్వే ఉద్యోగులలో యున్న వర్గాలను గుర్తించటం తప్పని, సమాజంలో వర్గ తారతమ్యాలను అది పెంపొందించగలదని ఆయన నిరసించారు.

నూతనగా మరో జాతీయ సమాఖ్య రైల్వే ఉద్యోగులలో ఉత్పన్నం కావటం శోచనీయమని ఉద్యోగులలో వ్యర్థ సాధింపులకు అది దోహదం చేయగలదనీ అన్నైక్యతను పెంపొందించగలదని పేర్కొన్నారు.

అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్యలో అందరు ఉద్యోగులు చేరవలసిన ఎవరి అభిప్రాయాలు వారు ప్రకటించుకోవచ్చునని ఉద్యోగులంతా అభిప్రాయం ప్రకారం సమాఖ్య కార్యదర్శులు రూపొందించుకోవచ్చునని శ్రీ ఆల్వారెస్ స్పష్టం చేశారు. ఇందులో మిగిలిన నాయకత్వం అనే ప్రశ్నే లేదన్నారు.

రైల్వే ఉద్యోగులు కోరినంతమేరకు జీత మానాలలో ప్రసంగించారు.

యు. పి. దళ్ నాయకుని ఎన్నిక పద్ధతి

కొత్తకాంగ్రెస్ ఎం.పి. విమర్శ

లక్నో, అక్టోబరు 12: కొంత మంది నాయకులు సమావేశమై ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయకదల్ నాయకుడుగా శ్రీ టి. ఎన్. సింగ్‌ను ఎన్నుకొన్నారనీ రాష్ట్రపతి పాలన సభలోని పార్టీల నుండి యిలా ఎన్నుకొనే అధికారాన్ని వారుపొందలేదనీ కొత్తకాంగ్రెసుపార్లమెంటు సభ్యుడు శ్రీ త్రిలోకసింగ్ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి పాలన క్రింద అత్యధిక సంఖ్యాకుల మద్దతుగల వ్యక్తినే ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రగవర్నర్ కోరవలసి ఉంటుందని శ్రీ త్రిలోక్‌సింగ్ అన్నారు.

సంయుక్త విధాయకదల్ నాయకుడుగా ఎన్నికయిన శ్రీ టి. ఎన్. సింగ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ ఆహ్వానించి వప్పటికీ, గవర్నర్ వ్రవర్తించే ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొనటానికి వీలులేదని కూడా శ్రీ త్రిలోక్‌సింగ్ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ టి. ఎన్. సింగ్ రాష్ట్ర ఉభయ శాసన సభలలో దేనిలోనూ సభ్యుడు కారు కాబట్టి ఆయన సంయుక్త సమావేశంలో పాల్గొనటానికి వీలులేదని ఆయన అన్నారు.

ఆడమ్ రాపాకీ కాలధర్మం

పోలెండ్ మాజీ విదేశాంగ మంత్రి

వార్సా, అక్టోబర్ 12: పోలెండ్ మాజీ విదేశాంగమంత్రి శ్రీ ఆడమ్‌రాపాకీ తన 61వటి మొన్న రాత్రి ప్యాన్క్రియాటిక్ రోగంతో మరణించారు.

మధ్య ఐరోపాను అణ్వస్త్రరహితమండలంగా చేయాలన్న పథకాన్ని రూపొందించడంలో శ్రీ రాపాకీ ప్రముఖపాత్ర వహించారు.

చవాన్‌తో పాల్ స్కీవిట్జర్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: సుప్రీంధ్రాన పర్యటనకై ఇక్కడకు వచ్చిన అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పీయరీ పాల్‌స్కీవిట్జర్ నిన్న సాయంకాలం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో ఆరగంట సేపు సమాలోచనలు జరిపారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి పునర్వ్యవస్థీకరణ, వోటింగ్ హక్కులు, కోటాల పంపిణీ మొదలైన వాటి గురించి వారు చర్చించారు.

దళ్ ప్రభుత్వంలో నేను చేరను

చరణ్‌సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబరు 12: సంయుక్త విధాయకదల్ ఏర్పాటు చేసే ప్రభుత్వంలో తాను చేరదలచుకోలేదని, అయితే ఆ ప్రభుత్వానికి తన పూర్తి మద్దతు వుంటుందని యు. పి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

అన్నివిధాలా పొత్తు పకడ్బందీతో

కొత్తకాంగ్రెస్ విధానంగా ఎ. ఐ. సి. సి. చే అమోదింపచేయటానికి యువవర్గం కృషి

పాట్నా, అక్టోబరు 12— కేవలం ఎన్నికల సర్దుబాట్ల ద్వారానేగాక అన్ని విధాల వామపక్షాలతో సమన్వితమైన సహకారాన్ని కొత్తకాంగ్రెస్ ఏర్పరచు కోవాలన్న సూత్రాన్ని ఎ. ఐ. సి. సి. చేత ఆమోదింపచేయటానికి పార్టీలోని యువవర్గంవారు గట్టిగా ప్రయత్నించగలరని నిన్న రాత్రి అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

పార్టీ ఆమోదించిన సోషలిస్టు కార్యక్రమాలను త్వరితగతిగా అమలు చేయటానికి యిటు వంటి వామపక్ష రాజకీయ పొత్తు అవసరమని యువవర్గంవారు వాదిస్తున్నారట. ఈ కార్యక్రమాలను సమిష్టిగా అటకాయించటానికై మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు సంఘటితమవుతున్నందున వారి ప్రయత్నాన్ని నమ్మచేయటానికి యీ పొత్తు అవసరమని వీరు వాదిస్తున్నారు.

యువవర్గంవారు తమ ప్రయత్నాన్ని నేడు కార్యవర్గ సమావేశంలోనే ప్రారంభించగలరట. అయితే కార్యవర్గ సమావేశంలో వారి ప్రయత్నం ఫలించే సూచనలు కనిపించ లేదు.

ఆ తరువాత ఎ. ఐ. సి. సి.లో చర్చకై అక్టోబరు 7వ తేదీన ఢిల్లీలో కార్యవర్గం రూపొందిన తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు యువ వర్గంవారు తమ భావాలను పొందుపరచే ఒక అనధికార సవరణను ప్రతిపాదించగలరట.

అయితే ఎ. ఐ. సి. సి.లో కూడ యీ విషయంలో యువవర్గంవారికి గట్టిప్రాతికూల్యం వుంటుందని అనుకొంటున్నారు.

డి. ఎం. కె. ఇందిరాగాంధి పొత్తు

రాజాజీ నిరసన

మద్రాసు, అక్టోబరు 12: డి. ఎం. కె. శ్రీమతి ఇందిరాగాంధి మధ్యగల పొత్తు స్వతంత్ర పార్టీ నాయకుడు రాజాజీ నిన్న నిరసించారు. అయితే డి. ఎం. కె.తో ఎన్నికల పొత్తువున్న స్వతంత్రపార్టీ తొండరపాటు చర్యలకొనసాగి డి.ఎం.కె.తో సంబంధాలు వదలకొనరాదని కూడా స్థానిక పార్టీ ఏర్పాటు చేసిన రాజకీయసమావేశంలో ప్రసంగిస్తూ రాజాజీ పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్త, శ్రీ చరణ్‌సింగ్‌ల చర్యలుఆయన పార్టీ పంచాలు చెల్లించటానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకుంటున్నారని పని వారల శక్తిని, పని లేకుండా పడివున్న యంత్రాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే ఉత్పత్తి పెరిగి రైల్వే ఆదాయం పెరగగలదని అప్పుడు ఉద్యోగులు కోరిన వేతనాలను చెల్లించటం కష్టం కాదని ఆల్వారెస్ స్పష్టం చేశారు.

శ్రీ పీటర్‌ఆల్వారెస్ నిన్న యిక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో దక్షిణమధ్య రైల్వే పజ్జార్ యూనియన్ నాల్గవ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. శ్రీ ఎస్. బి. గిరి అధ్యక్షత వహించారు.

శ్రీ చైతన్య కూడా యీ సమావేశ విద్యాంసుడు.

కొత్త కాంగ్రెస్‌లోని సంస్థా విభాగానికి ఇతోధిక బాధ్యతలు

ఎ.ఐ.సి.సి.లో ప్రధానంగా చర్చ జరిగేసూచన

పాట్నా, అక్టోబరు 12—సోషలిస్టు కార్యక్రమం అమలు చేయటంలో కొత్తకాంగ్రెసులోని ప్రభుత్వ విభాగంతోబాటు, సంస్థా విభాగం కూడ ప్రముఖపాత్ర వహించేటట్లు చేయటానికి యిచ్చట జరుగనున్న కొత్త కాంగ్రెస్ మూడు రోజుల ఎ. ఐ. సి. సి. సమావేశం అవసరమైన నిర్ణయాలు చేస్తుందనిభావిస్తున్నారు. మంగళవారంనాడు యిచ్చట ప్రారంభమయ్యే ఎ. ఐ. సి. సి. సమావేశానికి సమర్పించటానికి కొత్త కాంగ్రెసు కార్యవర్గం సిద్ధం చేసిన రెండు తీర్మానాలలోనూ యీ అంశం ప్రస్తుటమవుతున్నది. చాణుక్యుడు తరాణిపీఠిపై బోధించిన చంద్రగుప్త మహామౌర్యుడిరాజధానిగా ప్రసిద్ధిపొందిన యిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశం జరుగు తున్నది.

సమానత సమాజాన్ని స్థాపించటానికై ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ప్రజల మద్దతు సంపాదించటానికి కార్యకర్తలు కృషి చేసేటట్లు ఏ. ఐ. సి. సి. సభ్యులు ప్రయత్నించాలని యీ తీర్మానంలో కోరుతున్నారు.

మొదటి సులభ పార్టీ విధానాన్ని నిర్ణయించటం, ఆ తరువాత ప్రభుత్వ విభాగం వారు చేసిన కృషిని సమీక్షించటం వరకే కాంగ్రెసులోని సంస్థా విభాగం వారి బాధ్యతగా వుంటూ వచ్చింది.

ఎ. ఐ. సి. సి. తమ ఎదుటవున్న యిప్పటి తీర్మానాన్ని ఆమోదించగానే కొత్తకాంగ్రెసులో యింతవరకువున్న పరిస్థితి మారిపోతుంది. ప్రభుత్వ విభాగంతోబాటు సంస్థా విభాగానికి కూడా తీర్మానాలు అమలు చేయటంలో సమానమైన బాధ్యత వుంటుంది.

కొత్త కార్యక్రమం ప్రకారం బొంబాయి సభలో కాంగ్రెసుఆమోదించిన కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుచేయటంలో తోడ్పడటానికై గ్రామాలలోని వ్యవసాయ కార్మికులను, పేద రైతులను గ్రామీణ పార్టీ కార్యకర్తలు సంఘటిత పర్చవలసి వుంటుంది.

పట్టణాలలో, నగరాలలో ఆర్. ఎస్. ఎస్. తదితర మత సంస్థలు ఎదుర్కొనటానికై పట్టణ నగర పార్టీల కార్యకర్తలు మతశక్తుల వ్యతిరేకతలుగా ఏర్పడవలసి వుంటుంది.

మితవాద అభివృద్ధి నిరోధకులు, తీవ్రవాద దుస్సాహసికులను ఎదుర్కొనటమే మొత్తానికి పార్టీలోని రెండు వర్గాల ప్రధాన లక్ష్యంగా వుంటుంది.

ఈ విషయంలో విజయవాడలో అన్ని పార్టీలు కలసి ప్రతిఘటించటాన్ని ఆభినందించారు.

ప్రభుత్వం ఈ ఆక్రమ పద్ధతిని రద్దు చేసేవరకు అని మునిసిపాలిటీలలోను ఆందోళనలు నిర్వహించవలసిందిగా కోరుతూ తీర్మానం ఆమోదించారు.

ఆర్య తమ శ్రీ వల్లభ్ పటేల్ జరిగిన ఈ సమావేశానికి ప్రాంతాల నుండి రెండు వందల కార్యకర్తలు హాజరైనారు. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. దేశం ఎదుర్కొంటున్న సమస్యల విపులంగా ప్రసంగించారు.

ఉత్తరప్రదేశ్ పరిస్థితులు గురించి లేవనెత్తిన తీర్మానంలో ప్రధాన మంత్రి అధికారుల నియోగంతో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని రద్దు చేసిన నిరంకుశ చర్యను తీవ్రంగా ఖండించి యీ ప్రమాదకర పోకడను ప్రతిఘటించటానికి ప్రజాస్వామ్య శక్తులన్ని ఆందోళన ప్రారంభించాలనిబోధించారు.

గవర్నరును, రాష్ట్రపతి ఏజంటు విని యోగించి శ్రీమతి ఇందిరాగాంధి పట్టుబట్టిన ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఉల్లంఘన కలిగిస్తోందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్ర నుండి యితర రాష్ట్రాలకు శ్రీమతి అవుతున్న బియ్యం సర్మిటకు అన్నట్లు యింత ఆ మంత్రులకు ధనం యివ్వాలని అది ఎన్నికలనిధి అని అధికారులు ధారాళముగా అమలు చేస్తున్నట్లు విశదమవుతున్న లోపాలను విచారించేందుకు కమనే ఒక విచక్షిక కమిటిని నియమించి దర్యాప్తు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఈ నెలాఖరులో ఈ జిల్లాలో పర్యటిస్తున్న శ్రీ సంజీవరెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

ఎ.ఐ.సి.సి.కి యు.పి. నాయకులగైరాహాజరు

పాట్నా, అక్టోబరు 12 ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయకదల్ గురించి కొత్త కాంగ్రెసు నాయకులు బేధర్వాగా ఉన్నట్లు పైకి కనిపిస్తున్నప్పటికి యు.పి.లో దల్ ప్రభుత్వం ఏర్పడుతుందన్న భావాలు వ్యాపించి ఉన్న తరుణంలో కొత్త కాంగ్రెసు ఎ.ఐ.సి.సి. జరుగబోతున్నది.

ప్రభుత్వం ఏర్పాటు విషయంలో దల్‌కు ప్రతిగా ఉత్తరోత్తర రచనలో పూర్తిగా మునిగిపోలు. ఉండటం వలన కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ మరికొందరు యు.పి. అగ్ర నాయకులు ఎ.ఐ.సి.సి.లో పాల్గొనటంలేదు.

యు.పి. లో దల్ ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయం గురించి కొత్త కాంగ్రెసు నాయకులు తక్కువగా అంచనా వేశారు.

కొత్త కాంగ్రెసు ఎ.ఐ.సి.సి. లో యు.పి. పార్టీ అధ్యక్షుడు శ్రీ కమలాపతిత్రిపాఠీ కూడా పాల్గొనటం లేదు.

మున్సిపాలిటీలలో ఇండ్లపన్ను పెంపు

పతిఘటించవలసిందిగా కృష్ణాజిల్లా కాంగ్రెసుతీర్మానం

విజయవాడ, అక్టోబరు 12: కృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గం, డి. పి. సి., పి. సి. సి. సభ్యులు యిక్కడ సమావేశమై మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను పేరుతో మున్సిపాలిటీలలో బీదవారితో సహా అందరిపై పన్నులు అధికంగా వెయ్యటాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ విషయంలో విజయవాడలో అన్ని పార్టీలు కలసి ప్రతిఘటించటాన్ని ఆభినందించారు.

ప్రభుత్వం ఈ ఆక్రమ పద్ధతిని రద్దు చేసేవరకు అని మునిసిపాలిటీలలోను ఆందోళనలు నిర్వహించవలసిందిగా కోరుతూ తీర్మానం ఆమోదించారు.

తాము ఏర్పాటు చేయనున్న జాతీయ విద్యార్థి సంఘం ఫెడరేషన్ రూపంలోవుండాలనీ వివిధ రాష్ట్రాలలోని విద్యార్థి సంఘాలు దీనికి అనుబంధంగా వుండాలనీ సుందరి నిర్ణయించింది.

ఎ.ఐ.సి.సి.కి యు.పి. నాయకులగైరాహాజరు

పాట్నా, అక్టోబరు 12 ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయకదల్ గురించి కొత్త కాంగ్రెసు నాయకులు బేధర్వాగా ఉన్నట్లు పైకి కనిపిస్తున్నప్పటికి యు.పి.లో దల్ ప్రభుత్వం ఏర్పడుతుందన్న భావాలు వ్యాపించి ఉన్న తరుణంలో కొత్త కాంగ్రెసు ఎ.ఐ.సి.సి. జరుగబోతున్నది.

ప్రభుత్వం ఏర్పాటు విషయంలో దల్‌కు ప్రతిగా ఉత్తరోత్తర రచనలో పూర్తిగా మునిగిపోలు. ఉండటం వలన కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ మరికొందరు యు.పి. అగ్ర నాయకులు ఎ.ఐ.సి.స

చరణ్‌సింగ్ జారీ చేసిన ఆర్డినెన్సులు

త్రిశంకు స్వర్గస్థితి

న్యూఢిల్లీ, అక్టోబరు 12: ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన అమలు కారణంగా ఇటీవలే శ్రీ చరణ్‌సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయములో జారీ అయిన ఆర్డినెన్సులు త్రిశంకు స్వర్గంలో మాదిరిగా ఉన్నాయి.

చరణ్‌సింగ్ ప్రభుత్వం నాలుగు ఆర్డినెన్సులను జారీ చేసింది. (1) నేర నిరోధక (2) గూండాల నిరోధం (3) ఆస్తి కంట్రోలు చట్టం పొడిగింపు (4) న్యాయవిద్యాలయవిద్యార్థుల సంఘాలలో సభ్యత్వాన్ని ఐచ్ఛికం చేయడం ఈ నాలుగవదానిపై లోక్సభ వివాదం చెలరేగింది.

ఆర్డినెన్సులన్నీ అని జారీ అయిన ఆరు నెలల తర్వాతగాని, శాసనసభ సమావేశమైన ఆరు వారాల తర్వాత గాని—యీ రెంటిలో ఏదీముందుంటే అప్పుడు—రద్దయి పోతాయి.

శాసనసభ సమావేశం త్వరలో జరిగే పక్షంలో ఆర్డినెన్సుల రద్దు గాని, శాసన సభ ఆమోదానికి బిల్లుల రూపంలో యీ లక్షణాలను ప్రతిపాదించడం గాని కొత్త ప్రభుత్వం చేస్తుంది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నిర్ణయాలను కొన్నిటిని గవర్నర్ తారుమారు చేశారు. వారి ఆందోళన సందర్భంగా అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయడానికి శ్రీ చరణ్‌సింగ్ ఎంతమాత్రం అంగీకరించలేదు. కాని వారిని విడుదల చేయడానికి గవర్నర్ పూనుకున్నారు.

విశ్వవిద్యాలయాల ఆర్డినెన్సును నేర నిరోధక ఆర్డినెన్సును ఉభయ కాంగ్రెస్ పార్టీలు, జనసంఘం కూడా సమితంగా ఖండించాయి. ఈ ఆర్డినెన్సులను రద్దు చేయవలసిందని గవర్నర్‌ను కోరడం కూడా జరిగింది.

ఇంతకు పూర్వం రాష్ట్రంలో సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వం పతనమైనప్పుడు రాష్ట్రపతి పాలన అమలులోనికి వచ్చింది. పూర్వ ప్రభుత్వ విధానాలను తారుమారు చేసే విధమైన నిర్ణయాలను వేటినీ తాము తీసికోబడలజోరదనీ, ఆ బాధ్యతలను ప్రజాప్రభుత్వానికి వదలిపెట్టదలిచామనీ అప్పుడు గవర్నర్ చెప్పారు.

అయితే గవర్నర్ ఇప్పుడు అదే విధంగా వ్యవహరిస్తారో, లేక ప్రజల కోర్కెలను తీర్చే ప్రతిపాదిక పై వివాదాస్పదమైన ఆర్డినెన్సులను రద్దు చేస్తారో చూడవలసి ఉంది.

కనీసం ఆర్డ్డె కంట్రోల్ ఆర్డినెన్సును గవర్నర్ రద్దు చేయక పోవచ్చు. ఇది రద్దు అయితే మధ్యతరగతి ప్రజలు ఇళ్లను ఖాళీ చేసే సమస్యను ఎదుర్కొనవలసి వస్తుంది. కనుక యీ ఆర్డినెన్సును గవర్నర్ అమలులో ఉంచారని భావిస్తున్నారు.

ఆర్డ్డె కంట్రోల్ చట్టాన్ని శాశ్వతం చేసే విధాన్ని పరిశీలించేందుకు చరణ్‌సింగ్ ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం ఇంకా తన నివేదికను సమర్పించ లేదు.

ప్రస్తుతం అమలులో ఉన్న కాలపరిమితి పొడిగింపు చేయడం, ఇతరాంశాలకు సంబంధించిన విషయాలను మాత్రమే తమకు నివేదించాలని కార్యదర్శులు లేఖ గవర్నర్ ఇటీవల ఒక ఉత్తరాన్ని జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సులను రద్దు చేయగలమని ఇప్పుడు ఏర్పడిన దల్ ప్రకటించింది.

వ్యవసాయోత్పత్తుల వాణిజ్యం పెంపు

అభివృద్ధిచెందిన దేశాలకు అధిక ప్రయోజనం: ప్రపంచ ఆహార సంస్థ వెల్లడి

రోమ్, అక్టోబర్ 12: మూడేండ్ల కాలంలో మొదటిసారిగా 1969 లో ప్రపంచ వ్యవసాయోత్పత్తుల వాణిజ్య పరిమాణం పెంపొందినదని, 1968 లో కంటె 4 శాతం పెరిగిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ నిన్న మొదలు చేసిన ప్రాథమిక అంచనాలవల్ల తెలుస్తున్నది.

1969–70 సంవత్సరానికి ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ప్రచురించిన వార్షిక ఉత్పత్తుల సమీక్షలో పై విషయాలు వెల్లడించబడినవి. అయితే అటవీ ఉత్పత్తుల వాణిజ్యం మాత్రం పెరిగిందని, వ్యవసాయ, మత్స్య ఉత్పత్తుల వాణిజ్యం తగ్గినదని పేర్కొనబడింది.

1.69 లో ప్రధానమైన వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు దాదాపు 86.40 కోట్ల డాలర్ల నుంచి 443.50 కోట్ల డాలర్ల వరకు పెరిగిందని మే నెలాఖరు వరకు అందిన సమాచారం తెలిపినట్లు ఈ సమీక్ష తెలిపింది.

ఈ పెరుగుదలవల్ల అభివృద్ధిచెందిన దేశాలు అధికంగా ప్రయోజనం పొందినవని, 1968 సంవత్సరంమీద నీటి ఎగుమతులు 6 శాతం పెరిగినవని తెలిపింది. వర్తమానదేశాల ఆదాయాలు 3 శాతం మాత్రం పెరిగినవి.

గోధుమలు, బియ్యం, నూనె గింజలు, నూనెలు, కొవ్వు, మాంసం, చర్మాలు, ఉన్ని ఎగుమతులు ప్రధానంగా పెంపొందినవి.

వర్తమాన దేశాలలో మలేసియా, అర్జెంటీనా, బ్రెజిల్, కామ్‌రూన్, పాకిస్తాన్, ఉరుగ్వే, తాయ్‌లాండ్‌ల ఎగుమతుల దాయం బాగా పెరిగినవి. రబ్బరు, కొన్నిరకాల ఆహారోత్పత్తులు (మాంసం మున్నగునవి) వల్ల నీటి ఎగుమతుల దాయం ప్రధానంగా పెరిగింది. దిగుమతి చేసుకొంటున్న దేశాలలో పరిధరకాల ఉత్పత్తులు తగ్గడం, కొన్ని ఉత్పత్తులకు వినియోగదారులనుంచి గిరాకీ పెరగడం దీనికి కారణం. కొన్నిరకాల ఉత్పత్తుల ధరలు కూడా పెరిగినవి.

—:o:—

గెరిలాలతో చర్చలకు కెనడా ప్రధాని సంసిద్ధత

మాంట్రియల్, అక్టోబరు 12: కెనడాలో బ్రిటిష్ దవుత్య ప్రతినిధిని, కార్మిక మంత్రిని అపహరించిన క్విబెక్ విముక్తి ఉద్యమ గెరిల్లాలతో చర్చలు జరుపడానికి సిద్ధంగా ఉన్నానని కెనడా ప్రధాని రాబర్ట్ బోరాసా నిన్నరాత్రి ఒక ప్రకటన చేశారు.

రష్యా,ఫ్రాన్సులమధ్య ఒప్పందం ప్రశ్న లేదు

పాంపిడో స్పష్టీకరణ

తాష్కెంట్, అక్టోబరు 12 : ఫ్రెంచి అధ్యక్షుడు జార్జ్ పాంపిడో బైకొనూర్ వద్ద గల సోవియెట్ రోదసీ నౌకల ప్రయోగ కేంద్రంలో ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపిన కార్యక్రమాన్ని గల గురువారం నాడు తిలకించు.

రష్యా, ఫ్రాన్సు మధ్య కొత్తగా సంధి కుదిరే అవకాశం కలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆలాంటి ఉద్దేశమేమీ లేదని ఆయన సమాధానం చెప్పారు.

పరిష్కరించవలసిన అనేక సమస్యలుఉన్నందున రష్యాతో ఒప్పందం కుదుర్చుకొనే పాక్కు జర్మనీకి కలదని, కాని ఫ్రాన్సుకు సంబంధించినంత వరకు ఆలాంటి సమస్యలేవీ లేవని పాంపిడో వివరించారు.

ఇందిరాకమ్యూనిస్టుప్రభుత్వం అంతమొందక తప్పదు

రాజాజీ ఉద్ఘాటన: ప్రజాస్వామిక పక్షాలు సన్నిహితం కావాలని స్వతంత్రపారీతీర్మానం

మద్రాసు, అక్టోబరు 12

సేలంలో ఇందిరా కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని అంతమొందించడమో, లేక ప్రజాస్వామిక పక్షాల మహాసంఘటన ఆ ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రతిఘటించడమో జరగాలని, ఈ విషయంలో రెండురకాల అభిప్రాయాలకు తావు లేదని, స్వతంత్రపార్టీ వ్యవస్థాపక నాయకుడు శ్రీ రాజగోపాలాచారి స్పష్టం చేశారు

స్వతంత్ర పార్టీ మైలాపూర్ విభాగం జరిపిన రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ వక్తలాన్ని, పార్టీ, కార్యక్రమాలను రాజాజీ ప్రశంసించారు.

అంతకు ముందు మహాసభ ఒక తీర్మానం చేస్తూ, దేశంలోని జాతీయవాద ప్రజాస్వామిక పక్షాలన్ని తమ సైద్ధాంతిక విభేదాలను విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని దేశాన్ని రక్షించడం కోసం సన్నిహితం కావాలని కోరింది.

స్వతంత్ర, సంస్థా కాంగ్రెసు, జనసంఘం యితర ప్రజాస్వామిక పక్షాలతో దేశంలో జాతీయ ప్రజాస్వామిక సంఘటన ఏర్పాటు ప్రతిపాదనవల్ల తీర్మానం హర్షం వెలిబుచ్చింది.

యు. పి. లో రాష్ట్రపతి పాలన విధించడం దురదృష్టవంతమైన ఈ దేశంపై తన రాజకీయ ప్రాబల్యాన్ని శక్తిమంతం చేసుకొనడానికి కొత్త కాంగ్రెసు పార్టీ తాను సాగిస్తున్న రాజకీయ అవినీతి విధానాన్ని సిగ్గు లేకుండా ప్రదర్శించుకోవడమేనని మహాసభ విమర్శించింది.

కొత్త కాంగ్రెసు పైకొన్న ఈ చర్య, శ్రీమతి గాంధి వంటి సర్వశక్తిమంతురాలైన నాయకురాలి క్రింద ఏకపక్ష నియంతృత్వం ఏర్పాటుకై యితరచర్యలకు భూమిక కావచ్చునని తీర్మానం హెచ్చరించింది.

శ్రీ రాజగోపాలాచారి మాట్లాడుతూ భారతదేశంలో మంచి ప్రభుత్వం ఏర్పడాలన్న వాంఛగల నాయకులు ఈ మార్గం అనసరించడాన్ని మించి చేయగల పనులేవీ లేవని, అన్నారు. స్వతంత్రపార్టీ పతాకం అంతగొప్ప పతాకం, స్వతంత్రపార్టీ కార్యక్రమాలు,సూత్రాలంత గొప్పవి గల పార్టీ లేదని ఆయన చెప్పారు.

దురదృష్టవశాత్తు, మనదేశంలోని చాలా దేవాలయాలకు చాలా కొద్దిమంది భక్తులు ఉన్నట్లుగానే, స్వతంత్ర పార్టీ ప్రస్తుతం క్రియాశీలురై కార్యకర్తలను ఎక్కువ మందిని ఆకర్షించ లేక పోయిందని, ఆయన అన్నారు.

ఉపనిషత్ కాలంనాటి మహర్షులు, తమకు పెద్దగా శిష్యవర్గం లేక పోయినప్పటికీ తమ మంచి పనులను, సిద్ధాంతాలను వరులు కోసట్లుగానే, స్వతంత్ర పార్టీ కూడా భయ సంకోచాలు లేకుండా తన కార్యక్రమాలను విధానాలను కొనసాగించాలని, పార్టీ తప్పక విజయం సాధిస్తుందని, రాజాజీ ఉద్ఘాటించారు.

బెంగుళూరు-ఢిల్లీ సరాసరి రైలు

శ్రీ మేల్కోటే విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 12: 1971 ఏప్రిల్ మొదటి తేదీనాటికిగాని అంతకు ముందుగాని బెంగుళూరు—ఢిల్లీల మధ్య సరాసరి ఎక్స్‌ప్రెస్‌రైళ్లు నడపాలని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందాకు పార్లమెంటు సభ్యుడు డా: జి. ఎస్. మెల్కోటే విజ్ఞప్తి చేశారు.

గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్ మద్రాసు నుంచి, దక్షిణ ఎక్స్‌ప్రెసు హైదరాబాద్‌నుండి ఢిల్లీకి రాకపోకలు సాగిస్తున్నాయని బెంగుళూరు నుండి సరాసరి రైలు లేనందువల్ల కలుగుతున్న యిబ్బందిని ఆయన వివరించారు.

బెంగుళూరు—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను బెంగుళూరు ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌గా, నిజామాబాద్ పూర్ణా, అకోలా, భాంద్వా, ఇండోర్, రత్లాం, అజ్మీర్‌లగుండా నడుపవచ్చునని సూచించారు.

బెంగుళూరు నుంచి ప్రస్తుతం 52 గంటలు పడుతున్నదని సరాసరి రైలును నడపడంవల్ల ప్రయాణకాలం ఆరు గంటలు తగ్గుతుందని సూచించారు.

రాయలసీమ,మహబూబ్‌నగర్,హైదరాబాద్ నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్‌జిల్లాల వారికి ఈ కొత్త ఎక్స్‌ప్రెస్‌వల్ల సౌకర్యం ఎక్కువగా వుంటుందన్నారు. బెంగుళూరు—సేలం రైలుమార్గాన్ని ప్రారంభిస్తే, ఈ రైలును మున్ముందు రామేశ్వరం వరకు నడపవచ్చునన్నారు.

పశ్చిమాసియాలో యుద్ధ విరమణ గడువు ఒకసారి మాత్రమే పొడిగింపు. ఈజిప్టుమంత్రి స్పష్టీకరణ

లండన్ అక్టోబర్ 12.

పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువును ఒక్కసారి పొడిగించడానికి మాత్రమే తమ దేశం అంగీకరించగలదని ఈజిప్టు జాతీయరక్షణశాఖ మంత్రి మహమ్మద్ హెకాల్ చెప్పారు.

'లండన్ టైమ్స్' పత్రిక విలేకరికి ఇచ్చిన యింటర్వ్యూలో శ్రీ హెకాల్ మాట్లాడుతూ యిట్లు పై విధంగా చెప్పారు.

'ప్రస్తుతం అమలులో వున్న కాల్పుల విరమణను మరొక సారి పొడిగించడానికిమాత్రం అంగీకరిస్తాము. అలా కాక గడువు తర్వాత గడువును పొడిగించడానికి అంగీకరించడమంటే ఇజ్రేలీల ప్రయోజనాలను చేకూర్చడమన్నమాట.

'ఇజ్రేలీలు వున్న చోటునుంచి కదలనంటున్నారు. యుద్ధ శ్రేణులతో పాటు, రాజకీయ దవుత్య రంగాలలో కూడా తమ పరిస్థితిని పటిష్ఠం చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. దీన్ని మేము అంగీకరించం.

కాల్పుల విరమణ గడువు ఒక సారి పొడిగించడానికి ముందే రాజీప్టుకు సర్వసిద్ధాలు లభించే అవకాశాలు వున్నాయి.

కాల్పుల విరమణ గడువు పొడిగింపునకు మేము అంగీకరించినా ఫలితం లేక పోలే పోరాటం తప్ప అన్యమార్గం లేదు.

అరబ్‌దేశాలను జోదరించడానికి అమెరికా ఇజ్రేల్‌ను సాధనంగా ఉపయోగించుకుంటున్నది. అమెరికా, ఈజిప్టుల మధ్య సంబంధాలు అధ్వాన్నంగా వున్నవి.' అని మంత్రి శ్రీ హెకాల్ పేర్కొన్నారు.

పశ్చిమాసియాలో తిరిగి యుద్ధ సూచనలు

జెరుసలెం, అక్టోబరు 12— కాల్పుల విరమణ ఒప్పందంతో పేర్కొనబడిన విధంగా సూయజు రంగంలో ఈజిప్టు యుధాస్థితిని పునరుద్ధరిస్తే సమితి ప్రత్యేకదూత డాక్టర్ జారింగ్‌తో తాము సంభాషణలు తిరిగి ప్రారంభిస్తామని ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ నిన్న మంత్రివర్గ సమావేశాన్ని పిదిలిలు చేయడమే, పశ్చిమాసియాకు సంబంధించిన విషయాలను మాత్రమే తమకు నివేదించాలని కార్యదర్శులు లేఖ గవర్నర్ ఇటీవల ఒక ఉత్తరాన్ని జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సులను రద్దు చేయగలమని ఇప్పుడు ఏర్పడిన దల్ ప్రకటించింది.

ఇజ్రేలీలు జారింగ్‌తో చర్చలు తిరిగి ప్రారంభించకపోతే 90 రోజుల కాల్పుల విరమణ గడువు పొడిగించబడటానికి తాము అంగీకరించబోమని ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్ రియాద్ చేసిన ప్రకటనకు సమాధానంగా శ్రీమతి గోల్డామీర్ పై విధంగా చెప్పారు.

సూయజురంగంలో రష్యా తోడ్పాటుతో ఈజిప్టు రాకెట్ కేంద్రాలు నెలకొల్పినదని ఇజ్రేల్ ఆరోపించిన తర్వాత చర్చలు ప్రతిస్తంభనలో పడినవి.

దల్ ప్రకటన

కైరో, అక్టోబరు 12: ఇజ్రేల్ దళాలకు జెరుసలెం, గాజా, గోలన్ కనుమలు, జోర్డాన్ నది పశ్చిమ భాగం నుంచి ఉపసంహరించనంపి వున్నదని ఈజిప్టు తాత్కాలిక అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న ఇక్కడ లెబనాన్ పత్రికా విలేకరుల బృందంతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రస్తుత పోరాటం ఒక్క ఈజిప్టుకు సంబంధించినది మాత్రమే కాదని. మొత్తం అరబ్ దేశాల భవిష్యత్తుకు సంబంధించినదని సాదత్ పేర్కొన్నారు.

—:o:—

ప్రధానితో కరుణానిధి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేటి ఉదయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

కావేరి జలాల వివాదం పై చర్చల సందర్భంగా శ్రీ కరుణానిధి ఇక్కడకు వచ్చారు.

వ్యవసాయ శాఖలో వేతనాల వ్యత్యాసం

జ్-అసిస్టెంటులు ఫీల్డు అసిస్టెంటుల విషయమై విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 12: వ్యవసాయ శాఖలో సబ్ అసిస్టెంట్లకు, ఫీల్డు అసిస్టెంటులకు ఒకే గ్రేడు ఉంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రోవర్ సబార్డినేట్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అబుల్‌హసన్‌విజ్ఞప్తి చేశారు.

ఫీల్డుఅసిస్టెంటులకు, సబ్‌అసిస్టెంటులకు యోగ్యతలు, విధాలు ఒకటిగానే ఉన్నాయన్నారు. అయితే వేతనాలలోను వ్రయాణ భృతిలో వ్యత్యాసం ఉందన్నారు. అందువల్ల యీ వ్యత్యాసాన్ని తొలగించాలన్నారు.

పరటన రద్దు

హైదరాబాద్, అక్టోబరు 12 : కేంద్ర రైల్వే ఉపమంత్రి శ్రీ మహమ్మద్ యూనస్ సలీం, ఇబ్రహీంపట్నం, నల్గొండ, మెదెచెల్, రామన్నపేటలలో 11, 12, 13, 14వ తేదీలలో జరుపవలసిన పర్యటన రద్దయింది.

ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు

ఉపాధ్యాయేతర సిబ్బంది జీతాలలో లోపాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు,అక్టోబరు 12: ఎయిడెడ్ ఉన్నత పాటశాలల్లో ఉపాధ్యాయేతర సిబ్బందికి జీతాలు సవరిస్తూ సెప్టెంబరు 28 న విద్యాశాఖ కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వు కళ్లనీళ్లు తుడిచేదిగా వున్నదే కాని, ఏ మాత్రం న్యాయం చేకూర్చడం లేదని, పురపాలక, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాటశాలలలోని సిబ్బందికి ఇచ్చిన ప్రయోజనాలను ఎయిడెడ్ హైస్కూళ్లలో సిబ్బందికి ఇవ్వకుండా ప్రభుత్వం సమ్మె కాలంలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోనందుకు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని శాసనమండలిసభ్యులు శ్రీ మన్నవ గిరిధరరావు, కొల్లూరి కోటేశ్వరరావు, ఎయిడెడ్ ఉన్నత పాటశాల సిబ్బంది రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. ఉమామహేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో నేడిక్కడ అన్నారు.

ఆ ప్రకటనలో వారు ఇలా అన్నారు.

''ఉత్తర్వు ద్వారా ఇవ్వబడిన నూతన వేతనాలు ఇతర యాజమాన్యముల క్రింద పాటశాలల్లోని బృందికంటె కొన్ని విషయాలలో తక్కువ ప్రయోజనాలను కలిగిస్తున్నాయి. 1969 లో జారీ చేసిన 173 వ ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారంగా ఈ ఆదేశం ఇచ్చారే కాని 1970 లో వచ్చిన 105 వ ఉత్తర్వును కూడా అమలు పరుస్తూ ఆదేశాలు జారీ చేయలేదు. అందుచేత ఉదాహరణకు ఎల్. డి. సి. లకి 90—6— 150— 7— 192 ఇవ్వవలసిన స్కేలు 90—4— 130—6 —160 మాత్రమే ఇచ్చారు. అటెండర్లు పూనులు జీతాలలో కూడా వ్యత్యాసాలు వున్నాయి.

''గడచిన ఆరేళ్ల సర్వీసుకు రెండు వైపు జీల చొప్పున ఇవ్వాల్సివుండగా వాటిని గురించి ఇందులో పేర్కొనలేదు. కొత్త స్కేళ్లలో ఉద్యోగులను నిర్ణయించే నిబంధనలు ఇందు చేర్చబడలేదు. అందుచేత ఉద్యోగాలకు తదుపరి ఉన్నత స్థాయి ఇచ్చి జీతం నిర్ణయించే అవకాశం లేకుండా పోయింది. ఇకనుంచి ఇవ్వబోయే ఇంటిఅద్దె అలవెన్సు ఇప్పటివరకు ఇచ్చిన కాంపెన్సేటరీ అలవెన్సు కంటే తక్కువగా వుంటుంది. ఎయిడెడ్ కాలేజీలలో పని చేసే ఉపాధ్యాయేతర సిబ్బందికి ఈ జీతాల పెంపుదల వర్తించగలదని ఉత్తర్వులలో పేర్కొనబడలేదు.

''పై లోటుపాట్లను సవరిస్తూ తక్షణమే ఉత్తర్వు జారీ చేయవలసిందిగా కోరుతూ శ్రీ మన్నవ గిరిధరరావు, శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు విద్యాశాఖ కార్యదర్శికి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

—:o:—

కోయంబత్తూరు జిల్లా జౌళిమిల్లు కార్మికులకు బోనస్ ఒప్పందం

కోయంబత్తూరు, అక్టోబరు 12: కోయంబత్తూరు జిల్లాలో 50 వేలమంది జవుళి కార్మికులకు ఈ ఏడాది దీపావళి బోనస్ కింద మొత్తం 110 లక్షల రూపాయలు లభిస్తుంది.

దక్షిణ భారత మిల్లు యజమానుల సంఘం, కార్మిక సంఘాల మధ్య నేడు సంతకాలు జరిగిన ఈ ఒప్పందం 61 మిల్లులకు వర్తిస్తుంది.

నాలుగు మిల్లుల గరిష్ఠ బోనస్ 20 శాతం, 10 మిల్లులు 19 నుంచి 20 శాతం బోనస్ చెల్లిస్తాయి. ఎలాంటి లాభం రాని 39 మిల్లులు 8½ శాతం బోనస్ చెల్లిస్తాయి. మిగతామిల్లులు తామయిష్టం వచ్చినట్లు చెల్లిస్తున్న బోనస్‌కంటె 1 శాతం అధికంగా చెల్లిస్తాయి.

భారత్‌తో ఆర్థిక సంబంధాలు పెంపు

హంగరీ ఆసక్తి: ఉపప్రధాని ప్రకటన

బుడాపెస్ట్, అక్టోబర్ 12: వర్తమాన దేశాలతో—ముఖ్యంగా భారతదేశంతో—ఆర్థిక సంబంధాలను అభివృద్ధి పరచుకొనడమే తమ పంచవర్ష ప్రణాళిక లక్ష్యమని హంగేరి ప్రథమ ఉపప్రధాని శ్రీ ఎమోర్ మట్యాష్ చెప్పారు.

హంగేరీలో రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి గత వారం నాలుగు రోజులపాటు వర్యటించినప్పుడు ఆయనవెంట వచ్చిన భారత పత్రికాప్రతినిధులతో శ్రీ మట్యాష్ మాట్లాడుతూ, తక్షణమే పది శాతం వాణిజ్యం పెంపుచేసికొనే అవకాశం గలదన్నారు.

తమ దేశంనుంచి కూడా ఎగుమతులను ఒక్క దామాషాను పెంచుకుంటే, భారతదేశంనుంచి నిత్యావసర వస్తువులు, రైల్వేవాగన్లు మొదలైనవాటిని తమ దేశం అధికంగా కొనగలదన్నారు.

వచ్చే ఏడాది ఆరంభం భారతదేశం తమకు సరఫరా చేసిన వ్యాగనులసంఖ్య 1500 కాగలదని, భారత పారిశ్రామికాభివృద్ధికి ఇది చిహ్నమనీ అన్నారు.

హంగేరీ అధ్యక్షునితోపాటు శ్రీ మట్యాష్ రెండటి ఏడాది భారతదేశం వచ్చి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోను, అప్పటి పారిశ్రామికాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌తోను భారత—హంగేరీదేశాల ఆర్థిక సహకారాన్ని గురించి చర్చించారు.

ఉభయ దేశాల ఆర్థిక సహకార సమన్వయకు సంబంధించిన ఒక సమిష్టి సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు శ్రీ గిరి వ్యక్తం చేసిన సముముఖతకు ఆయన హర్షం తెలిపారు.

ట్రాక్టర్ల ఉత్పత్తి, టెలికమ్యూనికేషన్, నీటి పారుదల, నీటి సరఫరా, రైల్వే ఇంజనుల ఉత్పత్తి,రంగాలకుసంబంధించిఉభయదేశాలమధ్య సహకారానికి అవకాశం గలదన్నారు. సాధారణ వాణిజ్యంకన్నా పారిశ్రామిక సహకారం అత్యంత ప్రధానమైనదన్నారు.

హంగేరీ ప్రణాళికలో భారతదేశ సహకారంకోరే ప్రధాన పథకాలను వివరిస్తూ, బొగ్గు బరులు, ఇంధనంగా మారే, వాయువులను వినియోగించాలని తలపెట్టారని,ఇందుకు పెట్రో—కెమికల్ పరిశ్రమకు, కృత్రిమ వస్త్రాల ఉత్పత్తికి, భవన నిర్మాణ సామగ్రికి, లఘు పరిశ్రమలకు నిర్మాణాలకు సంబంధించిన ఇతర పథకాలకు తాము యంత్రాలను దిగుమతి చేసికొంటున్నామని చెప్పారు.

తమదేశంలో అనుసరిస్తున్న కొత్త నిర్వహణ పద్ధతిలో ఎనిమిది, పదిమంది శిక్షణ ఇవ్వడానికి తాము సంసిద్ధతను తెలియజేశామన్నారు.

భారత, హంగరీదేశాలమధ్య కొత్త దీర్ఘకాల వాణిజ్యఒప్పందంపై నవంబర్‌లో సంతకాలు జరుగగలవని కూడా శ్రీ మట్యాష్ వెల్లడించారు.

బుందేల్‌ఖండ్ రాష్ట్రం ఏర్పాటు

భోపాల్, అక్టోబరు 12: మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలతో కలిపి బుందేల్‌ఖండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలన్న కోర్కెను మధ్యప్రదేశ్ శాసనసభలోని తొమ్మిదిమంది సభ్యులు బలపరుస్తూ ప్రాంతీయ అసమానత్వాన్ని తొలగించేందుకు ఇది అవసరమని అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని ఉత్తరభాగం, ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ,జలాన్,హమీర్‌పురా, బండా జిల్లాలను కలిపి ఈ బుందేల్‌ఖండ్‌ను ఏర్పాటు చేయాలనీ, ఈ ప్రాంతాలు అనేక సంవత్సరాలుగా వెనుకబడి ఉన్నాయనీ, వీటిని అభివృద్ధి చేయటానికి రెండు రాష్ట్రాలలో ఏమీ శ్రద్ధ తీసుకొనలేదనీ విలేకరుల సమావేశంలో వీరు పేర్కొన్నారు.

వరదల భీభత్స చిత్రాల ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు 12: ఇటీవల వరదల హైదరాబాద్‌లో దెబ్బతిన్న ప్రాంతాలకు సంబంధించి పోటోల ప్రదర్శన ముగిసింది.

ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మంత్రులు శ్రీమతి రోడామిస్త్రీ, శ్రీ రామచంద్రరావుకల్యాణి, శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీ, తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షులు డా: ఎం. చెన్నారెడ్డి, హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు యీ ప్రదర్శనను తిలకించారు. ప్రభుత్వ అధికారులు కూడా తిలకించారు.

ఐ. సి. ఎస్. ఆర్. హాలులో ఆ చిత్రాలప్రదర్శించ వలసిందిగా శ్రీమతి రోడామిస్త్రి సూచించారు.

దక్షిణ మధ్యరైల్వే

విజయవాడ రీపాకింగ్ షెడ్ సమీపమున 20—10—1970 తేదీనమినరల్ సైడింగ్ ప్రారంభిస్తున్నట్ల ప్రకటించుటకు దక్షిణ మధ్యరైల్వే డివిజనల్ స్టేషన్ మిక్కిలి సంతసించుచున్నది.

బొగ్గు, కలప, భారీయంత్రములు, ఐరన్, ఉక్కు, సామగ్రిని కొద్ది ప్రమాణములోగాని లేదా పెద్ద ప్రమాణములోగాని లోడింగ్, అన్‌లోడింగ్‌లకు తమ విలువైన కాతాదార్లకు మరియొక సుప్రయోజనము దీనివలన ఏర్పాటు కానున్నది.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ.

"ఒక్కక్కప్పుడు పని పత్తికి జాస్తీ అయి విపరీతంగా తలనొప్పి వస్తోంది"

అంటారు టొంటాయిలో ఆఫీసరు విసన్‌కైన

తలనొప్పా? సత్వర నివారణకు అనాసిన్ తీసుకోండి

బలీయమైనది పెద్దల కొరకు—
సురక్షితమైనది పిల్లల కొరకు

అనాసిన్ బలీయమైనది—ప్రమాదమంతటా ఎక్కువ మంది తలనొప్పి పిపారను తేసే బాధా నివారక పదార్థాలు ఎక్కువగా కలిగి యున్నవి. అనాసిన్ సురక్షితమైనది—ఇది డాక్టరు ఇచ్చే ప్రిస్క్రిప్షన్‌లాంటి మందుల కలయిక. అనాసిన్—తలనొప్పి, జలుబులు, ఫ్లూ, పళ్లనొప్పి, కండరాల నొప్పులకు, తీసుకోండి.

బలీయమై, సురక్షితమైన

అనాసిన్

భారత దేశంలో అధిక జనాదరణ పొందిన బాధానివారిణి

4 విధాలుగా పనిచేస్తుంది

A-41

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

మీ చెక్కు తీసుకురండి...





క్షణంలో మీ చెక్కుకి మేం రొఖ్ఖం యిస్తాం

మాకు మీ 'కాలం' దాల విలువైనది. మీరు వేచివుండటం, కాలం వృథా చేసుకోవటం. విసుగుచెందటం అవసరం లేకుండా "టెల్లర్ సిస్టమ్"ను మేమే మొట్ట మొదట ప్రవేశపట్టాం.

మా అధునాతన "టెల్లర్ సిస్టమ్" క్రింద మీరు చెక్కునుయిస్తారు, ఆ కౌంటర్ లోనే మీరు తక్షణం సొమ్మును తీసుకుంటారు.

బ్యాంకింగులో మాకు వున్న సుదీర్ఘమైన అనుభవం, పరిజ్ఞానం ఈ "సిస్టమ్"లో మాకు పరిపూర్ణత సంపాదించేందుకు వీలు కల్పించాయి.

దోకన్లు లేవు, కాలం వృథా చేసే తతం

గంటల పంచాంగం

శ్రీసాధారణనామసం. ఆశ్వయుజబ. త్రయోదశి

1970 సం. అక్టోబరు 13 మంగళవారం మం: త్రయోదశి. వ. 8.11, చతుర్దశి: తె. 4.58, పూర్వాభాద్ర వ. 10.30 వర్జ్యం: సా. 7.07 మొదలు 8.33 వరకు.

1970 సం. అక్టోబరు 14 బుధవారం బుధ: పూర్ణిమ: రా. 1.51, ఉత్తరాభాద్ర: ఉ. 8.03, రేవతి తె. 5.44 వర్జ్యం: సా. 6.53 మొదలు 8.20 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ వధములు కిన్లన్
(మహాభారతము)

శ్రీసాధారణనామసం. ఆశ్వయుజబ. త్రయోదశి
మంగళ వారం

ఉత్తరప్రదేశ్‌లో కొత్త పరిస్థితి

ఉత్తరప్రదేశ్‌లో కొత్త పరిస్థితి ఏర్పడింది. ఐదు పార్టీలు కలిసి సంయుక్త విధాయక్ దళ్‌గా ఏర్పడి, శ్రీ టి. ఎన్. సింగ్‌ను కాంగ్రెసేతరుడుగా నాయకుడుగా ఎన్నుకున్నాయి. ఇప్పుడు ఐదు పార్టీల నాయకులు కూడా మినిస్టీరుగా రాష్ట్ర గవర్నరుకు తమ రాజీనామాలు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్. పి. డి. నాయకుడు శ్రీ టి. ఎన్. సింగ్‌ను ఆహ్వానించవలసిందిగా ఆ ఐదు పార్టీల నాయకులు ఆకత్తరంలో రాష్ట్ర గవర్నరును కోరారు. ఇదంతా ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితి ఏర్పడింది. ఈ ఐదు పార్టీలలో ఏ పార్టీకి సంయుక్త విధాయక్ దళ్‌కు రాష్ట్ర శాసనసభలో మెజారిటీ ఉంది. కాబట్టి ఇప్పుడు ఎన్.పి.డి. బలాధిక్యతను రాష్ట్ర గవర్నరు శంకించడానికి అవకాశం కనిపించదు. రాష్ట్ర గవర్నర్ డా. బి. గోపాలరెడ్డి కూడా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడేట్లు చూడడమే తమ కర్తవ్యం అయినట్లు ఇప్పటికే ఒక ప్రకటన కూడా చేశారు. ఇప్పుడు ఎన్. పి. డి. నాయకుణ్ణి ఆహ్వానించడానికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరడానికి గవర్నరుకు అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు.

కాని ఇటీవల ఆ రాష్ట్రంలో నడిచిన చరిత్రనుబట్టి, అప్పుడప్పుడు ఏ మి జరుగుతుందో చెప్పడం కష్టమైన పరిస్థితి ఏర్పడిపోయింది. శ్రీ చరణ్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయనకు కొత్త కాంగ్రెసు మద్దతు ఉపసంహరించబడగా, తనకు శాసనసభలో బలం ఉన్నదని ఆయన అన్నప్పుడు శాసనసభలో ఆ బలాన్ని నిరూపించుకోవలసిందిగా గవర్నరు ఆయన్ను అడిగి ఉండి ఉన్నట్లయితే, ఉత్తరప్రదేశ్‌లో రాజ్యాంగ "ప్రాణాయామాలు" చేయవలసిన అవసరమే కలిగేది కాదు. ప్రజాస్వామ్య ధర్మవిపరీతమైన అటువంటి ఎన్నికి చేయకి, అప్పటి రాజ్యాంగానికి ఏదో జరిగిపోయిందంటూ రాష్ట్రపతి పాలన విధించబడింది. ఇప్పుడు ఆ చరిత్రను గురించి ఇప్పుడు చర్చించవలసిన పనిలేదు అది అందరికీ తెలిసిందే.

ఇప్పుడు సంయుక్త విధాయక్ దళ్ ఏర్పడింది. ఆ సంయుక్త విధాయక్ దళ్ బలం 257 దాకా ఉందంటున్నారు పార్టీ మార్పిడులమీద ఇతిఃపూర్వం ఎవరన్నా లక్ష పెట్టుకోనిదుంటే. అటువంటిది ఇంతవరకు జరగలేదు శ్రీ టి. ఎన్. సింగ్, ఎన్. పి. డి నాయకత్వాన్ని గురించి రాష్ట్ర కొత్త కాంగ్రెసు నాయకులు ఒకరుచేసిన ప్రకటనమబట్టి చూస్తే, ఎన్. పి. డి. బలాధిక్యతను వారుగూడా గమనించినట్లు తెలుస్తున్నది. అయితే శ్రీ టి. ఎన్. సింగ్ శాసనసభ్యుడు కాకపోవడం గురించి ఆ కొత్త కాంగ్రెసు నాయకుని ప్రకటనలో ప్రస్తావించబడింది. అటువంటి వాదాన్ని వృథావాదం అంటారు శాసనసభ్యులు కానివారు పార్టీ-నాయకత్వం వహించడము, మంత్రులు కావటము అనూచనంగా జరుగుతూనే ఉంది. ఇందుకు భారతదేశ చరిత్రలోనే ఉదాహరణలు కొల్లలుగా ఉన్నాయి.

ప్రజాస్వామ్య ధర్మసూత్రాలను బట్టి ఇప్పుడు ఉత్తరప్రదేశ్ గవర్నరుకు ఒక్కటే మార్గం ఉంది. అధికసంఖ్యా బలం కలిగిన ఎన్ పి.డి నాయకుణ్ణి ఆహ్వానించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరడమ, రాష్ట్రపతి పరిపాలనను ఎత్తివేయవలసిందిగా సిఫారు చేయడము-అన్నదే ఆ పని.

ఎన్.పి.డి. నాయకుడు శ్రీ టి.ఎన్.సింగ్ గవర్నరును 13 వ తేదీన కలుసుకుంటామని అంటున్నారు. గవర్నరు కూడా ఢిల్లీలో మంతనాలు ముగించుకొని 13 కు లక్నో చేరుకుంటామని అన్నారు కాబట్టి రోజుల్లో ఉత్తరప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమై ఎజాస్వామ్య ధర్మం స్వస్థి కాగలదని ఆశిద్దాము.

—:o:—

కంబోడియా రిపబ్లిక్ చైనా ఖండన

హాంకాంగ్, అక్టోబరు 12 : రిపబ్లిక్‌గా కంబోడియా అవతరించడం రాజకీయ మైన ఎత్తుగడఅని చైనా వ్యాఖ్యానించింది.

ప్రవాసంలో ఉన్న సిహానోక్ ప్రభుత్వానికు కంబోడియాకు చట్టబద్ధమైనదిగా తాను గుర్తిస్తున్నానని పెకింగ్ ప్రభుత్వం విన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లాన్‌నాల్, సిరిక్ మటక్ వర్గం అనారికన్న ప్రోత్సాహంతో రిపబ్లిక్‌ను ఏర్పాటు చేసినవని చైనా విమర్శించింది.

యు. పి. విధాయక్ దళ్

కొత్తకాంగ్రెస్‌కు దెబ్బ లేదని ఎ. పి. శర్మ వివరణ

పాట్నా, అక్టోబరు 12: ఉత్తరప్రదేశ్‌లో చరణ్‌సింగ్ ప్రభుత్వం పతనమై, సంయుక్త విధాయక్‌దల్ ఏర్పాటు కావడం ఆ రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖమైన పరిణామమయినప్పటికీ, కొత్తకాంగ్రెస్‌పైగాని, ఎ.ఐ.సి.సి.పైగాని దానిప్రభావం వుండబోదని బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ (ఎం. పి.) నిన్న అన్నారు.

"సంయుక్త విధాయక్‌దల్ వివిధ పార్టీల మిశ్రమం. బి. కె. డి.కి కాని స్వతంత్రపార్టీకి గాని, జనసంఘంకుకాని, చివరకు సంస్థా కాంగ్రెస్‌కుకాని ఎన్. ఎస్. పి. సిద్ధాంతాల పట్ల నమ్మకం లేక పోయినా ఎస్. వి. డి. మెజారిటీ కోసం ఎన్. ఎస్. పి. పై ఆధారపడి ఉంది. ఎన్. ఎస్. పి. సిద్ధాంతం పట్ల విశ్వాసంకలవారు ఈ అభివృద్ధి నిరోధక పార్టీల అపవిత్ర సంమటనపై తిరుగుబాటు జరపగలరన్న నమ్మకం నాకు కలదు అని శ్రీ శర్మ అన్నారు.

సంకీర్ణ ప్రభుత్వం విచ్ఛిన్నమైనా, పెక్కుమంది శాసన సభ్యులు కొత్తకాంగ్రెస్‌లో చేరినందున ఆ పార్టీ బలపడిందని ఆయనఅన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగ్‌ప్రసాద్ రాయ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో సంయుక్త విధాయక్‌దల్ ఏర్పాటు వల్ల తన మంత్రివర్గానికి వెంటనే ముప్పు ఏర్పడబోదని అన్నారు.

బీహార్‌లో తన నాయకత్వాన గల ఎనిమిది పార్టీల ఐక్య సంమటనలో భాగస్వామ్యమైన బి. కె. డి. ఇంకా తన ప్రభుత్వానికి మద్దతు కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.

బి. కె. డి. మంత్రి శ్రీ శంకర్ దయాల్ సింగ్ నుంచి ఆరోగ్యశాఖ తీసుకుంటే బి. కె. డి. తన మద్దతు ఉపసంహరించుకొన గలవని మొదట్లో ప్రకటించిందని, ఇటీవల జరిగిన మంత్రుల శాఖల పునర్విభజనలో శ్రీ సింగ్ శాఖలో మార్పు చేయలేదని ఆయన అన్నారు.

ఎ. ఐ. సి. సి. ఆహ్వాన సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ రామలక్ష్మణ్‌సింగ్ యాదవ్ కూడా దాదాపు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బి. కె. డి. సభ్యులలో చాలా మంది ఎస్. ఎ. డి. కి. తమ మద్దతు ఉప సంహరించుకొనడమేకాక, ఒకటి, రెండు రోజుల్లో బి. కె. డి. నుంచి వైదొలగినా ఆశ్చర్య పడనక్కరలేదని శ్రీ యాదవ్ అన్నారు.

ముఖ్యమైన రాజకీయపరిణామాలగురించి ఎ. ఐ. సి. సి. చర్చిస్తుందని ఈ సందర్భంలో యు. పి.లో విధాయక్‌దల్ ఏర్పాటు విషయం కూడా ప్రస్తావనకు రావచ్చునని శ్రీ శర్మ అన్నారు.

ఎనిమిది పార్టీల కూటమిలో చేరిక

బంగ్లాకాంగ్రెస్ వైఖరి: సుశీల్ ధారా ప్రకటన

కలకత్తా, అక్టోబరు 12 • పశ్చిమ బెంగాల్‌లో సి. పి. ఐ. నాయకత్వంలోని 8 పార్టీల కూటమి—ఇ. పి. సి—అనగా ఎయిట్ పార్టీ కంబైన్) గత సాయంకాలం ఇక్కడ సమావేశమై ఇటీవలి సి. పి. ఐ. జాతీయమండలి తీర్మానం దృష్ట్యా 8 పార్టీల కూటమి—ఇ. పి. సి.— సమైక్యతను పరీక్షించాలని నిర్ణయించింది.

బంగ్లా కాంగ్రెసును ఇ.పి.సి లోకి చేర్చాలనీ, ఇ. పి. సి, కొత్త కాంగ్రెసులమధ్య అవగాహన తీసుకొని రావాలనీ, గత వారం పార్టీలో సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి సూచించింది.

నిన్న సాయంకాలం ఇ. పి. సి. సమావేశం గురించి విలేఖరులతో ముచ్చటిస్తూ ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు ప్రొఫెసర్ తంభుఘోష్, సి. పి. ఐ. జాతీయమండలి తీర్మానం ప్రాధాన్యత గురించి శ్రీ భూపేష్‌గుప్తా మొదలైన నాయకులు వివరించి చెప్పారనీ, వివిధపార్టీల నాయకులు దాన్నిగురించి తొలి వ్యాఖ్యానాలు చేశారనీ, అక్టోబరు 16న తిరిగి దాన్నిగురించి సమగ్రంత పరిపూర్ణంగా చర్చించాలని నిర్ణయించారనీ పేర్కొన్నారు.

ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి వర్గం నిన్న అంతకు. మునుపు సమావేశమై, సి.పి.ఐ. తీర్మానాన్ని చర్చించింది.

ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌ఘోష్ విలేఖరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌లోని రెండువర్గాలుకూడా, స్వార్థ పరాయణ శక్తులకు ప్రాతినిధ్యం వహించేవి కనుక, ఆ రెండూ ప్రగతిశీల విధానాలను కార్యక్రమాలను అనుసరించేది ఏమీ వుండదనీ, అందుచే ఆ రెండింటితోను అవగాహన అనేది సాధ్యం కాదనీ అన్నారు. అయితే మార్క్సిస్టు పార్టీ వర్గ తత్వాన్ని, ఉద్భత వైఖరిని సమర్థిలేకించటంకూడా అన్ని ప్రజాస్వామిక పక్షాలకూ అవశ్యకమని ఆయన అన్నారు.

కాంగ్రెసులోని రెండు ప్రతి స్పర్థివర్గాలూ, మార్క్సిస్టుపార్టీని కూడా ప్రతిఘటించటకు ఇ. పి. సి ని పటిష్ఠం చేయాలని శ్రీ ఘోష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వంలోని బంగ్లా కాంగ్రెసును ఇ.పి.సిలోనికి చేర్చుకొనటం అవశ్యకం అని ఆయన అన్నారు.

బెంగాల్లో 8 పార్టీల కూటమి

ఐక్యత పరిరక్షణకు నిర్ణయం

సి.పి.ఐ. తీర్మానంపై చర్చ: కొత్తకాంగ్రెస్‌తో అవగాహనకు ఫార్వర్డ్‌బ్లాక్ వైముఖ్యం

కలకత్తా, అక్టోబర్ 12: పశ్చిమ బెంగాలులో సి.పి.ఐ. నాయకత్వంలోని 8పార్టీల కూటమి (ఇ. పి. సి—అనగా ఎయిట్ పార్టీ కంబైన్) గత సాయంకాలం ఇక్కడ సమావేశమై ఇటీవలి సి. పి. ఐ. జాతీయమండలి తీర్మానం దృష్ట్యా 8పార్టీల కూటమి—ఇ. పి. సి.— సమైక్యతను పరీక్షించాలని నిర్ణయించింది.

బంగ్లా కాంగ్రెసును ఇ.పి.సి లోకి చేర్చాలనీ, ఇ. పి. సి, కొత్త కాంగ్రెసులమధ్య అవగాహన తీసుకొని రావాలనీ, గత వారం పార్టీలో సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి సూచించింది.

నిన్న సాయంకాలం ఇ. పి. సి. సమావేశం గురించి విలేఖరులతో ముచ్చటిస్తూ ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు ప్రొఫెసర్ తంభుఘోష్, సి. పి. ఐ. జాతీయమండలి తీర్మానం ప్రాధాన్యత గురించి శ్రీ భూపేష్‌గుప్తా మొదలైన నాయకులు వివరించి చెప్పారనీ, వివిధపార్టీల నాయకులు దాన్నిగురించి తొలి వ్యాఖ్యానాలు చేశారనీ, అక్టోబరు 16న తిరిగి దాన్నిగురించి సమగ్రంత పరిపూర్ణంగా చర్చించాలని నిర్ణయించారనీ పేర్కొన్నారు.

ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి వర్గం నిన్న అంతకు. మునుపు సమావేశమై, సి.పి.ఐ. తీర్మానాన్ని చర్చించింది.

ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌ఘోష్ విలేఖరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌లోని రెండువర్గాలుకూడా, స్వార్థ పరాయణ శక్తులకు ప్రాతినిధ్యం వహించేవి కనుక, ఆ రెండూ ప్రగతిశీల విధానాలను కార్యక్రమాలను అనుసరించేది ఏమీ వుండదనీ, అందుచే ఆ రెండింటితోను అవగాహన అనేది సాధ్యం కాదనీ అన్నారు. అయితే మార్క్సిస్టు పార్టీ వర్గ తత్వాన్ని, ఉద్భత వైఖరిని సమర్థిలేకించటంకూడా అన్ని ప్రజాస్వామిక పక్షాలకూ అవశ్యకమని ఆయన అన్నారు.

కాంగ్రెసులోని రెండు ప్రతి స్పర్థివర్గాలూ, మార్క్సిస్టుపార్టీని కూడా ప్రతిఘటించటకు ఇ. పి. సి ని పటిష్ఠం చేయాలని శ్రీ ఘోష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వంలోని బంగ్లా కాంగ్రెసును ఇ.పి.సిలోనికి చేర్చుకొనటం అవశ్యకం అని ఆయన అన్నారు.

బకింగ్‌హాం డ్రెయిన్‌వద్ద యంత్రసహాయంతో జరుగుతున్న మరమ్మత్తు పనులను పత్రికా ప్రతినిధులు పరిశీలిస్తున్న దృశ్యం

కృష్ణాజిల్లాలో మురుగు కాల్వల మరమ్మత్తు: ఒకపరిశీలన

కృష్ణా జిల్లాలో 1969 డిసెంబరులో ప్రభుత్వంచేపట్టినపంట,మురుగుకాలవల మరమ్మతు పథకం క్రింద 1970 అక్టోబరికి 1,77,000 యకరాల సేద్యపు భూమి ఇకమురుగు, వరద బీభత్సానికి తట్టుకోగలుగుతుంది. అంతేకాక ఈ మరమ్మతులవల్ల చివర వున్న పొలాలకు కూడా పంట కాలవల నీరు ప్రవహించ కలుగుతుంది. ఈ రెండు ప్రయోజనాల మూలంగా ఈ సంవత్సరం యకరానికి మూడు, నాలుగు బస్తాలు అదనంగా పండవచ్చునని, రైతులకు అదనంగా రెండు, మూడు కోట్ల రూపాయలు లభించగలదని ఆశింపబడుతోంది.

ఎంత చెడ్డలో కూడా ఏదో కొంత మంచి వుండకపోదు అని పెద్దలనే మాట సార్థకమైనదని ఇప్పుడు ఋజువయింది.

మిత్రా కమిటీ

1964 లో వచ్చిన విపరీత వరదల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కృష్ణా, గోదావరి డెల్టాలలో వరద, మురుగు సమస్యలను పరిశీలించవలసిందిగా మిత్రా కమిటీని నియమించారు. ఆకమిటీ ఈడెల్టాలప్రాంతంపర్యటించి 1966 లో తమ రిపోర్టు సమర్పించారు. ఆ రిపోర్టులోని సిఫార్సులు అమలు చేయటానికి 35 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఖర్చు భరించలేక ప్రభుత్వం ఏ కార్యంచేపట్టలేక పోయింది. ఇంతలోరైతులు ముందుకు వచ్చి కొంత ఖర్చు భరించటానికి అంగీకరించారు. డ్రయినేజీసెస్సుపథకాన్ని ప్రభుత్వం రూపొందించి, ఈసెస్సు మూలంగా ఈ రెండు డెల్టాలలోను 22 కోట్ల రూపాయలు సమకూరగలదని ఆశింపబడింది. ఈ సెస్సు వసూలు ప్రారంభించాలని ప్రభుత్వం తల పెడుతున్న పరిస్థితిలో తలపని తలంపుగా 1969 మే నెలలో ఒకమారు, మళ్లీ నవంబరు నెలలో రెండవమారు తుపాను, వరదలు సంభవించాయి. తత్ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కృష్ణా జిల్లాకు 1 కోటి రూపాయలు మంజూరు చేశారు. ఆ డబ్బుతో 1969డిసెంబరులోఈపంట కాలవల,మురుగు కాలవల మరమ్మతు కార్యక్రమం చేపట్టబడింది.

మరమ్మతుల అవశ్యకత

అన్ని పంట కాలువలు, అన్నిమురుగుకాలువలు ఒకే పర్యాయం చేపట్టటం సాధ్యం కాదు కాబట్టి నాలుగైదు సంవత్సరాలలో అంతా కార్యక్రమం పూర్తి అయేందుకు వీలుగా పథకం రూపొందించబడింది.

స్వరీయ కాటన్‌దొర కృష్ణానదిపైన ఆనకట్ట కట్టినప్పుడు కృష్ణాడెల్టా క్రింద 6 లక్షల యకరాలు సాగు కాగలదని అంచనా వేయబడింది. ఆ మహాసీయుని సంస్మరించుకుంటూ పబ్లిక్‌వర్క్స్ శాఖవారు త్వరలో ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

6 లక్షల యకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగచేసేందుకు కాలువలు త్రవ్వబడ్డాయి కాని, జిల్లాలో మెట్ట ప్రాంతాల మండి ఈ పల్లపు ప్రాంతాలకు ప్రవహించే మురుగు నివారించేందుకు తగిన ఏర్పాటు చేయలేదు. రైతుల భూదాహం మూలంగా మురుగు ప్రవహించే భూములతో సహా కొల్లేరు సరస్సు వరకు భూములు ఆక్రమించి వ్యవసాయం ప్రారంభించారు. సేద్యపు భూమి విస్తీర్ణం 12 లక్షల యకరాలకు పెరిగింది. ఈ 12 లక్షల యకరాలకు నీరు సరఫరా చేయటం ప్రభుత్వానికి సమస్య అయిపోయింది. అయితే నాగార్జునసాగర్, తుంగభద్ర డాముల నిర్మాణంతో ఆ సమస్య పరిష్కారం అయింది. కాని పంట, మురుగు కాలువల వెడల్పు లోతు ఎక్కువ చేయకపోవటం, పేరుకొనిపోయిన సిల్టు తీయించక పోవటంవల్ల ఈ కాలువలలో ప్రవహిస్తున్న అదనపు నీరు కట్టల మీదుగా పొర్లి ప్రక్కనున్న పంటచేలను ముంచి వేయటం తరచుగా సంభవించేది. కాలువ కట్టలు కూడా కట్టుదిట్టంగా లేకపోవటం మూలంగా అనేకచోట్ల గండ్లుపడి ప్రమాదం వాటిల్లుతూ వుండేది. దానికితోడు తుపాన్లు సంభవించినప్పుడు ఈ ప్రమాదం విపరీతంగా వుండి రైతులను కోలుకోలేకుండా చేసింది.

పథమదశ పథకం

1969 డిసెంబరులో ప్రారంభించిన ప్రథమదశ పథకం క్రింద 1.77 లక్షల యకరాలకు ప్రయోజనం కలిగింది. మురుగు కాలవల మరమ్మత్తు పథకం క్రింద ముఖ్యంగా 4 పెద్ద డ్రెయినులు వాటిలోకి ప్రవహించే మధ్యరకం, చిన్న డ్రెయినులు చేపట్టబడ్డాయి. ఈ డ్రెయిన్లలో మొదటి నుంచి చివరి వరకు మరమ్మత్తు కార్యక్రమం నిర్వహింపబడింది.

అంతే కాక యీ డ్రెయినుల మరమ్మత్తు కోసం యీ డ్రెయినుల ప్రాంతంలో రెండవ పంటకు కాలువలను కట్టివేసి పంట కాలువల మరమ్మత్తుకు వీలుకున్నారు. ఈ విధంగా పంట కాలువలు, డ్రెయినుల మరమ్మత్తు కార్యక్రమం ఏక కాలమందే జరగటం వల్ల ఆ ప్రాంతపు రైతులకు చాలా లాభం కలిగింది.

చంద్రయ్య డ్రెయిను క్రింద 50 వేల యకరాలకు మెహర్లి డ్రెయిను క్రింద 14 వేల యకరాలకు, మోటూరు ఫాస్ డ్రెయిను క్రింద 12 వేల యకరాలకు,

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

లజ్జబండ డ్రెయినుక్రింద 73వేల ఎకరాలకు శివగంగ డ్రెయిను క్రింద 15 వేల యకరాలకు ప్రయోజనం కలిగింది. ఇవి కాక తాళ్లపాలెం మురుగు కాలువ క్రొత్తగా త్రవ్వబడింది. దీని క్రింద 12 వేల యకరాలు బాగుపడింది. గుండేరు డ్రెయినులో డ్రెడ్జింగు పని జరుగుతోంది. పూర్తి కావటానికి మరో సంవత్సరం పట్టవచ్చు.

1969 డిసెంబరు నుండి 1970 జులై వరకు జరిగిన 8 వేల కాలంలో 34 లక్షల ఘనపు మీటర్ల మట్టి త్రవ్వకం జరిగింది. ఈ పనికి మహాబాబు వగన్, ఒరిస్సా, శ్రీకాకుళం, ఒంగోలు మొదలైన ప్రాంతాలనుండి 20 వేల మంది కూలీలను దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. కేవలం కూలీల మూలంగానే కాక క్రాలర్ ట్రాక్టర్లు డ్రాగ్ లైన్లు కూడా వినియోగించబడ్డాయి. అంతేకాక శివగంగ డ్రెయినులో డ్రాబ్ డ్రెడ్జర్లు, గుండేరు డ్రెయినులో కట్టర్ సెక్షన్ డ్రెడ్జర్లు కూడా ఉపయోగింపబడ్డాయి. గుండేరులో కలిసే అప్పుపూడి డ్రెయిను పని ప్రస్తుతం పని జరుగుతోంది.

మిత్రా కమిటీ సిఫార్సులలో ముఖ్యమైనది బుడమేరు మీద రిజర్వాయర్ల నిర్మాణం విషయం దర్యాప్తు జరుగుతుండగా ఎనికెపాడు భూగర్భ టన్నెల్స్‌వుండి కొల్లేరు సరస్సు దాకా బుడమేరుకు రెండు వైపులా కట్టల నిర్మాణ కార్యక్రమం చేపట్టబడింది. ఇది వరకటి ప్రమాణాలు 1964 వరద ప్రమాణాలకు తగినట్టుగా లేవు. అందువల్ల 27.62 లక్షల రూపాయల ఖర్చుతో యీ పని ప్రారంభమయి చాల వరకు పూర్తి అయింది. మొత్తం 10 లక్షల ఘనపు మీటర్ల మట్టి పని యిప్పుడు 'పూర్తి అయింది. మట్టి త్రవ్వకానికి భూములను యివ్వటానికి రైతులు సహకరించక పోవటంతో కొంత పని జరగటానికి వీలులేక పోయింది.

కృష్ణాజిల్లాలో నీటిపారుదల సౌకర్యం

కృష్ణాజిల్లాలో తూర్పు డెల్టా క్రింద 5.95 లక్షల యకరాలు సెంట్రల్ డెల్టా క్రింద 1.25 లక్షల యకరాలకు నీటి పారుదల సౌకర్యం వుంది. ఇందులో 11వేల యకరాల లిఫ్ట్ యిరిగేషన్ కూడ చేరి వుంది. తూర్పు డెల్టాకు ఏలూరు కాలవ క్రింద 1.1 లక్షల యకరాలు, రవిన్‌కాలవ క్రింద 3.65 లక్షల యకరాలు, బందరు కాలవ క్రింద 1.2 లక్షల యకరాలకు నీరు లభిస్తుంది. సెంట్రల్ డెల్టాకు కృష్ణా తూర్పుబ్యాంకు కాలువ ద్వారా 1.25 లక్షల యకరాలకు నీరు లభిస్తుంది. బందరు కాలువ నుండి చీపురుపల్లి అక్విడక్టు పూర్తి కావటం వల్ల ఈ కాలువ దివి సీమకు విస్తరిస్తుంది.

కృష్ణా జిల్లాలో ముఖ్యమైన పంట వరి పంట. 20 వేల యకరాలలో మాత్రం చెరుకు పండిస్తున్నారు. పుయ్యూరు, చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీలకు, అక్కిన ఖండసారి ఫ్యాక్టరీలకు పంచదార తయారు చేయటానికి లూ చెరుకు పంట వినియోగపడుతుంది.

వరిపంటకు నష్టాలు

వరి పంటకు మామూలుగా రెండు విధాలుగా నష్టం కలుగుతుంటుంది. ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల కొంత నష్టం కలుగుతుంది. వరదలు వచ్చి పొలాలు మునిగిపోవటంవల్ల విపరీత నష్టం కలగుతుంది.

అయితే ఈ సంవత్సరం చివరిలో వున్న భూములకు కూడా సకాలంలోనే కాక కొంత ముందుగా కూడా నీరు అందచేయబడిందని చెపుతున్నారు. కొన్ని ప్రాంతాలలో నీరు వచ్చేటప్పటికి రైతులు సిద్ధంగా కూడా లేరట త్వరగా నీరు లభించటంవల్ల నాట్లు కార్యక్రమం మామూలుగా ఆగస్టు చివరిదాకా కొన్నిచోట్ల సాగుతుండేది. కాని ఈసంవత్సరం అంతా జులై ఆఖరులోనో ఆగస్టు మొదటి వారంరోజులలోనో పూర్తి అయిందని చెపుతున్నారు. మామూలు సంవత్సరాలకన్నా ఈ సంవత్సరం కనీసం రెండు వారాలైనా ముందుగా నీరు లభించాయి అని చెప్పబడుతోంది.

ఇంతవరకు అధికారుల నిర్లక్ష్యంవల్లనో, రెండవపంటకోసం రైతుల దాహంవల్ల ఎంత కాలంముండో మరమ్మతు లేకుండా పడివున్న కాలవలకు మురుగు కాలవలకు ఈ సంవత్సరం జనవరి, జూన్ మధ్యకాలంలో మరమ్మతులు జరగటంవల్ల సకాలంలో నీరు సరఫరా చేయటం సాధ్యమయిందనీ అధికారులు చెపుతున్నారు. దీనివల్ల చివరవున్న భూములలో కూడా ఈ సంవత్సరం పైరు బాగా ఎత్తు పెరిగింది.

బందరు చాట్లుపట్ల దోసపాడు, గుడివాడ, కుందేరు, మామిళ్లకోడు, కొంకెపూడి,రామరాజు పాలెం మొదలైన కాలువల ప్రాంతాల భూములలో మామూలు సంవత్సరాలకన్నా ఈ సంవత్సరం పైరు ఈ సీజనుకు రెండురెట్లు ఎత్తు పెరిగినట్లు కనిపించింది. ఇకముందు అధికంగా వర్షాలు కురవకుండా అంతా సవ్యంగా వుంటే ఈచివరి ప్రాంతాల భూములో రైతులు యకరానికి కనీసం రెండు మూడు బస్తాలు అదనంగా పండగలదని ఆశిస్తున్నారు.

కాలువల నీటి కొంతల విషయంలో ఈ సంవత్సరం అధికారులు ప్రత్యేక శ్రద్ధ ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తుంది.

అధిక వర్షాలు పడి కాలవల్లోని నీరు పొలాలలోకి ప్రవహించి రైతులు ఎంతో ఆందోళన చేస్తేగాని వినిపించుకోని అధికారులు ఈ సంవత్సరంఎందుకో చినుకుపడగానే కొలతలు తీసుకుంటున్నారు. వర్షం పడగానే కాలవలు మూస్తున్నారు. మామూలుగా హెడ్ స్లూయిస్‌వద్ద కూడా నీటిమట్టం కొలవటానికి నోచుకోని పబ్లిక్‌వర్క్స్ అధికారులు ఈ సంవత్సరం, తరుచుగా హెడ్ స్లూయిస్‌వద్దనే కాక, టెయిల్‌ఎండ్ స్లూయిస్ వద్ద కూడా రీడింగు గమనిస్తున్నారు. టెయిలెండ్ రీడింగు తగ్గితే ఘోరమైన తప్పుచేసినట్లుగా పై అధికార్లు దండనకు పాలౌతున్నారు.

కేవలం గ్రంథాల ద్వారా సేకరించిన ఇంజనీయరింగ్ విజ్ఞానంవల్ల రైతులకు అంతగా లాభం వుండదు. రైతు అనుభవం కూడా జోడిస్తేగాని ఇంజనీయర్ల విజ్ఞానం రాణించదు. రైతులతో మాట్లాడేటప్పుడు నూతన రెండెండింగు ఇంజనీయరు శ్రీ రామరాజు రైతు కుటుంబంలోని వారుగా చిన్నప్పటినుండి వ్యవసాయ అనుభవం వున్నవారిగా కనిపించారడి

మిగతా కార్యక్రమం

తుపాను ధర్మమా అంటూ కేంద్రం ఒక కోటి రూపాయలు మంజూరు చేసింది. కాబట్టి ఈ సంవత్సరం ఈ మరమ్మత్తు కార్యక్రమం జరిగింది. ఆ కోటి రూపాయలు పూర్తిగా ఖర్చుకావటమేకాక మరో 40 లక్షల రూపాయలు ఇప్పటికి అదనంగా ఖర్చయిందని అధికారులు చెపుతున్నారు.

ముందు సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం అదనంగా ఏమీ మంజూరు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బడ్జెటులో 5 కోట్ల రూపాయలు కేటాయించిందని చెపుతున్నారు. అధికారులు 9 కోట్లు కావాలన్నారు. ఇదంతా రైతులు చెల్లించే డ్రయినేజి సెస్సులోనుండి వినియోగపడేది మిగతా పన్నుల వసూళ్ల విషయం ఎలా వున్నా ఈ సంవత్సరం డ్రయినేజి సెస్సు వసూళ్లలో మాత్రం అధికారులు చాలా పట్టుదలగా వున్నట్లు కనిపిస్తోంది. రైతులు కూడా డ్రయినేజి సెస్సు చెల్లించటానికి వెనకాడుతున్నట్లు లేదు. ఈ సంవత్సరం పైరు ఆశాజనకంగా వుండటంతో వారిలో కొంత ధైర్యం కనిపిస్తోంది. దాళ్వాపంట లేక పోయినా ఫరవాలేదు. పంట, మురుగు కాలవల మరమ్మత్తు అతిముఖ్యం అని భావిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఈ ఆనర్థం అంతా దాళ్వా మూలంగానే అనే అభిప్రాయం ప్రబలంగా వినిపించింది.

కాలవల నిర్వహణ

కాలవలు ఏదో ఒకసారి బాగు చేయటం కాదు. వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా వుంచుకోవాలి. ఈ మెయింటెనెన్సుకు గామ యకరం ఆయకట్టుకు 4 రూపాయలు మంజూరు చేసింది. ప్రతి ఖర్చు పెరిగి పోవటంతో అది చాలదని యకరానికి 5 రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు కాని యింకా అమలు చేస్తున్నట్లు కనిపించదు. ఈ 5 రూపాయలు కూడా చాలవేమో యకరానికి 18 రూపాయలైతే కాలవల గట్ల మరమ్మతులో సహ సక్రమంగా నిర్వహించటానికి సాధ్యం కావచ్చు. సిబ్బంది ఖర్చే బాగెడు తినేస్తుంది.

సేద్యపు కాలవలు, మురుగు కాలవల మరమ్మ

మహావాది వెంకటప్పయ్యకు నాటకకళాప్రపూర్ణ బిరుదం

కాకినాడ సంగీతోత్సవాలలో ప్రదానం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, అక్టోబరు 12: సంగీత నాటక అకాడమీ బిరుదుపొందిన తరువాత కళా తపస్విగా తాను పొందిన అనుభూతిని భావితరం వారికి అందించే రీతులతో జీవితం ఆదర్శప్రాయంగా వ్యవహరించగలరని ఆశిస్తున్నామని శ్రీ మహావాది వెంకటప్పయ్యకు గాన కళాప్రపూర్ణ బిరుదు నొసగిన సందర్భంలో అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు పేర్కొన్నారు.

ఇక్కడ జరుగుతున్న సంగీత సభలు సమాప్తమైనవి. శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రికి గానకళాప్రపూర్ణ బిరుదు నొసగి కాశ్మీర్ శాలువ బహూకరించి సన్మానించారు.

శ్రీ కె. వి. సుబ్బారావు, రాష్ట్ర సంగీత సభల సమన్వయ కార్యదర్శి శ్రీ వెంకటప్పయ్య శాస్త్రి జీవిత సంగ్రహాన్ని అందస్తూ వారి కల్పనాశక్తి, రాగప్రస్తార విలక్షణత, సంగీత సాహిత్య భావ సమ్మేళనము యశస్సును లభింపజేసినవని చెప్పారు. వారు సంగీత కళకు చేసిన గణనీయమైన సేవను గుర్తించి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారిని గాన కళాప్రపూర్ణ బిరుదుతో సన్మానిస్తున్నదని అన్నారు.

శ్రీ ఎల్. మాలకొండయ్య, జిల్లా కలెక్టరు ముఖ్యఅతిథి యూ దిగువ ఉపన్యసకులకు సమ్మానం బరిసి శాలువలు బహూకరించారు.

శ్రీయుతులు కె. వి. ఎన్. ఎస్. గిరిమాజీ రావు భారతీయ సంగీత కళా పరిణామాన్ని గురించి విజయమూరి వరాహ నరసింహార్యులు ద్వావింశత్ శ్రుతి పద్ధతి గురించి, మంగిపూడి రామలింగశాస్త్రి హిందూస్తానీ, కర్ణాటక సంగీత తారతమ్యాల గురించి, ధర్మాల రామమూర్తి లయ, విన్యాసాల గురించి, వంతుల లక్ష్మీ నారాయణశాస్త్రి, రామరావుభూషణ ప్రబంధాలలో సంగీతం గురించి, ఆకెళ్ల ప్రభాకరమూర్తి దీక్షితార్ కృతుల విశిష్టత గురించి, ఎం. ఎస్. పద్మారావు హిందూస్తానీ సంగీతం గురించి ఉపన్యాసాలిచ్చారు.

శ్రీమతి లక్ష్మీ మాలకొండయ్య సంగీత పోటీలలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

గూటాల వాసన్నవ్వులు కుమారి కె. వి. రంగనాయకమ్మకు కర్ణాటక సంగీతంలో ప్రథమ బహుమతి క్రింద ఎమెచ్యూర్స్ లలిత కళాసమితి, విజయవాడ, వారిచే నొసంగబడిన తంబూరా యిచ్చి సన్మానించారు. ద్వితీయ బహుమతి కుమారి కె. గౌరి సుందరి, కాకినాడ, బంగారు మెడలు శ్రీమతి దువ్వా రాజరాజేశ్వరమ్మచే నొసంగబడినది యిచ్చి సన్మానించారు. మరి రెండు బహుమతులు కూడా లక్ష్మీ మానసికి, డి. వి. సుబ్బలక్ష్మికి, ఇచ్చారు. హిందూస్తానీ సంగీతంలో ఎన్. వి. కులకర్ని, కుమారి మైత్రేయిలకు బహుమతులు ప్రకటించారు.

నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ సరవతి గానసభ అధ్యక్షులు శ్రీ కొమ్మిరెడ్డి శ్రీరామ వరశింగరావు, కార్యదర్శి శ్రీ సి. శ్రీనివాసరావులను పుష్పమాలాలంకృతులం గావించి ధన్యవాదము లర్పించిరి. గానసభ తరపున శ్రీ నలాది పార్థసారథి వందన సమర్పణ చేశారు. రాష్ట్ర సంగీత సమన్వయ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు సంగీత సభలు జయప్రదమగుటకు తోడ్పడిన వారందరికీ అభినందనలు తెల్పారు.

శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రి సన్మానానికి బిరుద ప్రదానానికి కృతజ్ఞత తెలిపారు. కళాకారులను ఎక్కువగా గౌరవించి గాన కళను అభివృద్ధిలోనికి తెమ్మటకు కృషి చేయవలసిందిగా అకాడమీ వారిని, సమన్వయ వారిని కోరారు.

గానసభలు జనాబ్ సేక్ లాల్‌సాహెబు వాద్యవరముతో ప్రారంభమయ్యాయి. శ్రీ చిట్టిబాబు—వీణ, శ్రీ రమణి—విల్లంగోరు, శ్రీమతి వనంతకుమారి—గాత్రం, శ్రీయుతులు ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, నేదునూరి కృష్ణమూర్తి, వోలేటి వెంకటేశ్వర్లు, ఎన్. పి. వి. జగన్నాథాచార్యుల కర్ణాటక సంగీత పాటకచేలు శ్రీమతి లక్ష్మీశంకర్ హిందూస్థానీ సంగీతం కుమారి స్వర్ణముఖి, కుమారి శ్రీ విద్యాభారత నాట్య ప్రదర్శనములతో, ఆకునూరి దేవరకి ధియేటరు, నాట్య సంఘం పిచ్చి తుగ్లక్ సాంఘిక నాటకంతో ముగిశాయి.

అనంతపురంలో రాయలసీమ ప్రాంతీయ నాటకోత్సవాల సందర్భంగా శ్రీ కృష్ణంరాజుకు, శ్రీ గోవిందదాదరికి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తిమ్మారెడ్డికి, మునిసిపల్ చైర్మన్ శ్రీ జ్యాంబయ్యకు కార్యదర్శి శ్రీ రంగనాయకులు ఎం. పి. స్వాగతం చెప్పుతున్నప్పటి చిత్రం.

రాయలసీమ ప్రాంతీయ నాటకోత్సవాలు

అనంతపురంలో శ్రీ రొడ్డం హనుమంతరావుకు, శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రికి సన్మానం

[స్వకీయ విలేకరి]

అనంతపురం, అక్టోబర్ 10: ఇక్కడ నాట్యాలయంలో యీ నెల 4 వ తేదీ జరిగిన రాయలసీమ ప్రాంతీయ నాటకోత్సవాల కార్యక్రమంలో పోలీసు డి. ఐ. జి. శ్రీ ఎన్. ఆనందరావు అతిథిగా పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు సర్వోదయ నాటకమండలి వారు "భయం" నాటకమును ప్రదర్శించారు. శ్రీ గోపీనాథ్ హాస్య ప్రదర్శన చేశారు. శ్రీ ఆనందరాం నాటక ప్రదర్శనను, శ్రీ గోపీనాథ్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారు. శ్రీ రంగనాయకులు వందన సమర్పణ చేశారు.

ఆదే రోజున జరిగిన సర్వసభ్య సమావేశములో ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘాధ్యక్షుడుగా శ్రీ ఏ. ఆర్. కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ వి. కృష్ణంరాజును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

పదాల రామస్వామి [కడప], బందా కనకలింగేశ్వరరావు, నారాయణదాసుగార్ల అకాల మరణమునకు సంతాపమును తెలియజేస్తూ తీర్మానాలు ఆమోదించారు.

మధ్యాహ్నం శ్రీ ఇనాక్ ఏర్పాటు చేసిన "నాటక పదస్వ"లో చాలామంది పాల్గొన్నారు.

ఐదవ తేదీ జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం తరపున, రాయలసీమ ప్రాంతీయ నాటక సంఘం తరపున శ్రీ రొడ్డం హనుమంతరావును, శ్రీ గడియారం వేంకట శేషశాస్త్రిని సన్మానించారు. కార్యదర్శి శ్రీ రంగనాయకులు వీరిద్దరికీ సన్మాన పత్రములు సమర్పించారు. నాట్య సంఘాల తరపున "కాశ్మీరు శాలువలు" సమర్పించారు. వీరిద్దరిని గౌరవించుట నాట్య సంఘాలకే గౌరవ మన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వై. సి. తిమ్మారెడి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. ఆర్. కృష్ణ సన్మానితులు విరువురిని గూర్చి ఉపన్యసించారు. నాటకములు ప్రాచీన రచయితలను, కవులను సన్మానించుట ముఖ్యకర్తవ్యమని శ్రీ కృష్ణ అన్నారు.

సన్మానితులు యిరువురు కృతజ్ఞతలను తెల్పుతూ ప్రసంగించారు.

తర్వాత శ్రీ వేంకటేశ్వర నాట్య మండలి తరపున జనరల్ కార్యదర్శి శ్రీ ఏ. ఆర్. కృష్ణకు సన్మాన పత్రము సమర్పించబడినది. శ్రీ కృష్ణ తమ కృతజ్ఞతను తెలియజేయుచు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘము తరపున "నేనుసహితము" అను సాంఘిక నాటకము రచించిన శ్రీ ఏ. వి. సుబ్బరావుకు శ్రీ కృష్ణంరాజు రూ 300 లకు చెక్కును, శ్రీ గడియారం శేషశాస్త్రిద్వారా సమర్పించారు. శ్రీ శాస్త్రి యువకులు, ఉత్సాహపరులు, నాటక రచయిత అయిన శ్రీ ఏ. వి. సుబ్బారావును హృదయపూర్వకముగా దీవించారు.

శ్రీ సుబ్బారావు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్య, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వై. సి. తిమ్మారెడి, అనంతపురం పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ జి. డి. జ్వాలనయ్య, శ్రీ రొడ్డం హనుమంతరావు, శ్రీ గడియారం శేషశాస్త్రిగార్లకు, ఉత్సవంలో పాల్గొన్న నాట్య సంఘాలకు ప్రశంసాపత్రాలను ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం తరపున శ్రీ కృష్ణంరాజు సమర్పించారు.

ఈ ఉత్సవాలను జయప్రదంగా నడిపిన శ్రీ రంగనాయకులను, వారి బృందమును అభినందిస్తూ శ్రీ ఏ. ఆర్. కృష్ణ మాట్లాడారు. ప్రేక్షకులు కూర్చొని నాటకములు చూచుటకు తల్పిన "డ్రామాహాల్" నిర్మాణమునకు జిల్లాకలెక్టరు, జిల్లాపరిషత్ అధ్యక్షుడు తోడ్పడవలెనని శ్రీ కృష్ణ అన్నారు.

శ్రీ రంగనాయకులు [ఎం.పి.] వందన సమర్పణ చేశారు.

వచ్చిన అతిథులకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వై. సి. తిమ్మారెడి, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ జి. డి. జ్వాలనయ్య విందు చేశారు.

విందు అనంతరం శ్రీ కృష్ణంరాజు, శ్రీ గోపీనాథ్ అతిథులను వినోదపరచారు.

ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంఘం

నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

విజయవాడ, అక్టోబరు 12: ఇక్కడ శ్రీవల కోసలు సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంఘసర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర సంఘానికి 45 మంది సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఐలాపురం వెంకయ్య (అధ్యక్షుడు) పాలకోలను సోమేశ్వరరావు, ఎన్. సి. ఎ. చినలక్ష్మయ్య (ఉపాధ్యక్షులు) ఎన్.సి.ఎ. శేషయ్య (కార్యదర్శి) ఆకరపు కుట్టుమల్లు, కొలకలూరి వెంకటేశ్వరరావు, మన్నెపల్లి, వెంకటసుబ్బయ్య, మారెళ్ల సుబ్బారావు (సహాయ కార్యదర్శులు) భరాపావరపు వీరనాగయ్య (కోశాధికారి)గా ఎన్నికైనారు.

ప్రతి పూరిగుడిసె పెంకుటిల్లుగా రూపొందాలి

మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య ఆకాంక్ష

(స్వకీయ విలేఖరి)

గిద్దలూరు, అక్టోబరు 12: అవాస్యం, అవిద్య, దారిద్ర్యం ఈ మూడింటిని గాంధీజీ దేశానికి అంతశ్శత్రువులుగా పేర్కొన్నారని, ఇవి తొలగితే తప్ప మన స్వరాజ్యం సంపూర్ణంగా రూపొంద జాలదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్యగారు, ఇటుకూ అయిదు వైళ్ల దూరంలో వున్న యడవల్లి గ్రామంలో గాంధి జయంతి సందర్భంగా ఏర్పాటైన పాదయాత్ర పరిసమాప్తి సభలో పేర్కొన్నారు.

సభకుశాసన సభ్యులు శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రధాన అతిథిగా విచ్చేశారు.

డా. ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య తమ ప్రసంగంలో దేశం సాధించిన ప్రగతిని వివరిస్తూ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలలో పెరుగుచున్న అభివృద్ధిని సాధించుకున్నామని, దారిద్ర్య నిర్మూలనం విషయంలో అంచనాల మేరకు అభివృద్ధి జరుగలేదని దారిద్ర్యం తొలగనిదే దేశానికి భద్రతగాని, గాంధీజీ ఆత్మకు శాంతి గాని లేదని స్పష్టం చేశారు.

ప్రతి పూరిగుడిసె, కనీసం పెంకుటిల్లుగానైనా మారినవాడే దారిద్ర్యం తొలగిందని చెప్పుకొనుటకు వీలవుతుందని అన్నారు.

క్రమ శిక్షణాయుతమైన కృషి, సంఘీభావంతో కూడిన కార్యాచరణ సంపాదించుకొనినాడే మనం కూడా జపాన్‌వలె సర్వతోముఖాభివృద్ధి పంది ఆగ్రరాజ్య పంక్తిలో స్థానం సంపాదించుకోగలమన్నారు.

గ్రామాల్లోని సమస్యలు గ్రామస్థులే సమిష్టిగా పరిష్కరించుకోవాలని ప్రభుత్వంపై ఆధారపడడం వలన జాప్యం జరగడంతో పాటు, ఒక్కొక్కప్పుడు, సమస్యలకు పరిష్కారమే కుదరక పోవచ్చునని, గాంధిజీ ఇటువంటి అభిప్రాయమే కలిగి ఉండేవారని వారు పేర్కొన్నారు.

సభకు ముందు 101వ గాంధి జయంతికి సూచకంగా 101 ఎడ్ల జతలను పూగ్రామ శకటంపై గాంధిజీ చిత్రపటం ఊరేగించారు. శాసన సభ్యులు శ్రీ డి. పాండురంగారెడ్డి, సి. వెంగయ్యల సమితి అధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి ఉత్సవంలో పాల్గొన్నారు. సర్పంచ్ శ్రీ నారాయణరెడ్డి వందన సమర్పణ గావించారు.

దేశంలో పప్పుల ఉత్పత్తి అభివృద్ధికి కృషి

పప్పుగడల ఉన్నతాధికారి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 11: దేశంలో పప్పుల ఉత్పత్తిని అధికం చేయడానికి కృషి జరుగుతుందని మధ్యప్రదేశ్‌లో పప్పు పప్పుగడల జనరల్ మేనేజరు శ్రీ పి. కె. లాహిరి పత్రికావారితో చెప్పారు.

ఢిల్లీనుంచి వచ్చిన పత్రికా విలేఖరుల బృందం గత వారంలో పప్పు పప్పుగడలను సందర్శించింది. ఈ విలేఖరుల బృందంతో శ్రీ లాహిరి మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో పప్పుల విస్తరణ కార్యక్రమం చేపట్టబడుతుందని, దీనికి 1.5 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, ఈ పథకాన్ని ప్రభుత్వం మాత్ర ప్రాయంగా ఆమోదించిందని ఆయన తెలిపారు.

అయిదేళ్ళ పాటు జరిగే ఈ విస్తరణకార్యక్రమం ఫలితంగా ఈ గనిలో సాలీనా 45 వేల క్యారెట్ల వజ్రాలు లభ్యం కాగలవని శ్రీ లాహిరి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రపు గనుల త్రవ్వకాన్ని జాతీయ ఖనిజ సంపద అభివృద్ధి సంస్థ వారు ముమ్మరంగా కొనసాగిస్తున్నారని, అదే విధంగా పప్పు గనులలో 400 చదరపు మైళ్ల విస్తీర్ణంలో వజ్రాల అన్వేషణ కార్యక్రమం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఇక్కడ 300 అడుగుల లోతువరకు గొట్టం ద్వారా త్రవ్వకం జరుగుతున్నదని, ఫలితాలు ఇంతవరకు ప్రోత్సాహకరంగానే వున్నవని తెలిపారు.

పప్పు గనులలో 1968—69 లో 8 వేల క్యారెట్ల, 69—70 లో 15472 క్యారెట్లు వజ్రాలు లభించినవని, అని ఈ ఏడాదిలో సెప్టెంబరు వరకు తొమ్మిది వేల క్యారెట్లు లభించినవని, 1969—70 లో లభించిన వజ్రాలను వేలం చేయగా 46.18 లక్షల రూపాయల రాబడి వచ్చినదని శ్రీ లాహిరి వివరించారు.

విజయవాడ కైకలూరు పంచాయితి సమితి ఆధ్వర్యమున జరిపిన సమాజాభివృద్ధి వారోత్సవ సందర్భంగా నిర్వహించిన వీధిభజన ఉత్సవంలో శ్రీ ఏ. సత్యన్నారాయణ, (సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు) శ్రీ షేక్. సయ్యాల్లాసాహెబ్, కైకలూరు సర్పంచ్ వీధులతో వీధులను శుభ్రం చేస్తున్న దృశ్యం.

6% ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు బాండ్సు - 1982

రు. 600 లక్షలకు నిడుదల

(ఈ ఋణము యొక్క వడ్డీ మరియు అసలు మొత్తముల చెల్లింపులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే హామీ యివ్వబడినది)

ఈ బాండ్లు ఇండియన్ ట్రస్ట్స్ ఆక్ట్ క్రింద ట్రస్టీ సెక్యూరిటీలుగా అంగీకరింపబడును మరియు ఇన్సురెన్సు చట్టము, బ్యాంకింగ్ కంపెనీల చట్టముల వ్యవహారముల కొఱకై ఆమోదింపబడిన సెక్యూరిటీలుగా కూడా అంగీకరింపబడును.

జారీ విలువ వందరూపాయల బాండుకు.... రు. 99.75

1982 అక్టోబరు 19 వ తేదీవాడు సమాన విలువకు చెల్లింపబడును.

ఈ ఋణములకు వందాలు 1970 అక్టోబరు 19 వ తేదీనుండి రొజువారీగా లేక నెక్కొలుగా లేక 1970 వి. సి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు 4¾% బాండ్లు మార్పుదల ద్వారా వందాలు వసూలు చేయబడును. అయితే వందాల వసూలు సుమారు రు. 600 లక్షలు వరకు కాగానే, నోటీసుతో నిమిత్తం లేకుండా వసూలు ఆపివేయబడును. అయినా కూడా 1970 అక్టోబరు 24 వ తేదీవాడు వ్యాపారపు వేళలు ముగియుటకు ముందుగా మాత్రం వందాలు వసూలు అవబడవు.

ఈ ఋణమునకు వందాలు (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలయందున్నింటిలోను, బొంబాయి, మద్రాస్ నందలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నందున్ను, (బి) ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు నందలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, ఆంధ్రప్రదేశ్ నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు లేని హోట్లు గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను (సి) పై (ఎ) మరియు (బి) అయిటమ్సు లేని ఆంధ్రప్రదేశ్ ప్రాంతములలో ప్రభుత్వ సబ్—ట్రెజరీలలోను, (డి) ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్, మరియు సిండికేట్ బ్యాంకులందున్నూ అందుకొనబడును.

పైన తెలిపినట్టి వందాలు వసూలు చేయు ఆఫీసులన్నింటియందునూ, ఆంధ్రప్రదేశ్ నందలి ప్రభుత్వ ట్రెజరీలు మరియు సబ్—ట్రెజరీల యందున్నూ, స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఆఫీసు లన్నింటిలోను, పై ఋణము జారీకి సంబంధించిన షరతులు తెలియజేయునట్టి నోటిఫికేషన్ మరియు దరఖాస్తు ఫారముల కాపీలు లభింపగలవు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

లాయిరు సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

Proceedings: No CIS-3/F-20T/1098/70 D/ 4—10—70

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమునకు సంబంధించి ఈ క్రింద వివరించిన పనిని చేయుటకు రజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, సివిల్ అండ్ ఇన్‌వెస్టిగేషన్, ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—4, ఆంధ్రప్రదేశ్ వారికి 10—11—1970 సా. 3 గంటల వరకు చేరునట్లు కోరబడుచున్నవి.

పనిపేరు	పని సుమారు విలువ	ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు కాల పరిమితి	టెండర్లు స్వీకరించుటకు ఆఖరుతేది	కాంట్రాక్టు తరహా
పవర్ కెనాల్ మై 0/0 నుండి 4/3 + 400వరకు త్రవ్వుట, లైనింగ్ పనులు	రు. 138.00 లక్షలు	రు. 3,45,000	రు—పై 51—50	30 నెలలు	10—11—70	లంపసం

2. టెండర్లు 10—11—1970 తేదీన సా. 4 గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి అనుమతి పొందిన ఏజంట్లమన్నట్లు మున తెరచెదరు

ఆసక్తిగల టెండరుదార్లు టెండరు ఫారములు ఖరీదును రొఖముగా లేదా మనీఆర్డరుద్వారా పేఆఫీసర్, ఏ పి ఎస్ ఇ బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—4 వారికిచెల్లించి తేది20—10—70 లోగా దరకాస్తుమీద అన్నివారోజులలోనూ చీఫ్‌ఇంజినీర్ (సివిల్) వారి కార్యాలయము, ఎలక్ట్రిసిటిబోర్డు, విద్యుత్‌సౌధ, క్రిందిఅంతస్తు, హైదరాబాద్—4 నుండి టెండరు ఫారములను పొందవచ్చును

3 టెండరు ఫారములను స్వయంగా లేదా తమ అనుమతిపొందిన ఏజంట్లద్వారా తీసుకొనవలెను. టెండరుషెడ్యూళ్ళు టెండర్లు తమదరకాస్తులో ప్రత్యేకంగా కోరిన మీదటనే, పోస్టుద్వారా పంపబడును. ఈసందర్భములో టెండర షెడ్యూళ్ళ ఖరీదుతోసాటు పెట్టుబడికి రు 5—00లను వారుఅదనముగా చెల్లించవలెను పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్ళు పంపినపుడు అవి చేరుటలో సంభవించు జాప్యములకు లేదా ఏలాంటి నష్టములకు ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డు బాధ్యత వహించదు.

4. ఒకసారి టెండరు షెడ్యూళ్ళ ఖరీదు చెల్లించిన మనుక, తిరిగి ఎట్టిపరిస్థితులలో వాపసుయివ్వరు.

5. ధరావతు డబ్బును ఈ క్రింద సూచించిన విధములలో ఏ విధానములోనైనను చెల్లించవచ్చును.

1. పూర్తి మొత్తమును డిమాండు డ్రాఫ్టు రూపములో.
2. రు. 5000 (ఐదువేల రూపాయలు మాత్రము) డిమాండు డ్రాఫ్టు రూపములోనూ, మిగతా మొత్తం, బ్యాంక్ గ్యారంటీ రూపములోనూ.
3. టెండరర్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటిబోర్డువద్ద శాశ్వతమైన డిపాజిటుగా రు. 25000 (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రము) ధరావతుగా చెల్లించడము. ఇట్టి టెండరర్లు ధరావతు సొమ్మును ప్రతియొక టెండరుకు వేర్వేరుగా చెల్లించుకుంటే టెండర్లు దాఖలు చేయుటకు అనుమతించబడుదురు.
6. లోయర్‌సీలేరు పాజెక్టు వాళ్ళేరు—విజయవాడ సెక్షన్‌మీద నర్సీపట్నంరైల్వేస్టేషనుకు 185 కిలోమీటర్లదూరములోనున్నది.
7. కావలసిన ఏ యితరసమాచారమై నను చీఫ్ ఇంజినీరువారి కార్యాలయము (సివిల్), ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు, విద్యుత్‌సౌధ, హైదరాబాదు—4 నుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

చీఫ్ ఇంజనీర్ (సివిల్)
ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు, విద్యుత్ సౌధ,
హైదరాబాదు—4.

విద్యుదీకరణలో సాధక బాధకాలు

మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరణ

(స్వకీయ విలేఖ)

గిద్దలూరు, అక్టోబరు 12: ప్రభుత్వ అజమాయిషీ క్రింద నున్న విద్యుచ్ఛక్తి బోర్డు వంటి వ్యయం ప్రతిపత్తిగల సంస్థలు వ్యాపారిక దృష్టితో పనిచేయాలి కాని ఉండడం వలను, విద్యుచ్ఛక్తి వినియోగంలో కమతిన్నున్న వారికి వలను, వినియోగదారులు వెల్లించవలసిన కనీసపు చార్జీలు క్రమంగా పెరుగుతున్నవనీ, సేద్యపు అవసరాలకు ఉపయోగించుకొనే విద్యుచ్ఛక్తి విషయంలోనైనా కనీసపు చార్జీల పద్ధతి తొలగించి, వినియోగించుకొన్న మేరకే చార్జీలు వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టే విషయంతాలోచిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు శనివారం 10 మైళ్ల దూరంలోనున్న ఆకిదు గ్రామంలో విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవం సందర్భంగా చెప్పారు.

శాసన సభ్యుల శ్రీ పి. రంగారెడ్డి పథకం అధ్యక్షత వహించారు. రాష్ట్ర రవాణాశాఖామంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవం చేశారు. గిద్దలూరు శాసన సభ్యులు శ్రీ డి. పాండురంగారెడ్డి మార్కాపురం శాసనసభ్యులు, శ్రీ పి. వెంగయ్య, సమితి అధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

తమ ప్రసంగంలో శ్రీ కృష్ణమూర్తి నాయుడు గత సంవత్సరం, రాష్ట్ర ప్రభుత్వం 100 గ్రామాలలో విద్యుదీకరణ పథకం అమలు పరచిందని అందుచే ఈ సంవత్సరం పథకానికి సాధన సామగ్రి కొరవడిందని ఈ లోటు భర్తీ చేసుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేశారు.

ప్రస్తుతం అమలులో ఉన్న ఒప్పందపు పరిమాణాలు కొన్ని ప్రాంతాలలో రైతులకు పట్టకారిగా పరిణమిస్తున్నవని వాటి లక్ష్యం చేయుటకు బోర్డు వారితో సంప్రదించి కృషి చేయగలమని వారు చెప్పారు.

సర్పంచ్ శ్రీ నందిరెడ్డి వందన సమర్పణ గావించారు.

చోళ్లపాడు విద్యుదీకరణ

ఇక్కడకు 8 మైళ్ల దూరంలో నున్న చోళ్లపాడు గ్రామంలో గిద్దలూరు సమితిగంధి జయంతి సప్తాహంలో భాగంగా ఏర్పాటు చేసుకొనిన విద్యుదీకరణ ఉత్సవంలో శాసన మండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగిస్తూ, విద్యుచ్ఛక్తి సద్వినియోగం చేసుకుంటే గ్రామాల స్థితి స్వరూపాలు పూర్తిగా మారిపోగలవని, ఆయిలంపేట బోర్డువారు ఇప్పటి వరకు పెట్టిన రు 1000 ఉచిత సహాయాన్ని పొంది రిక్షా బస్సులు త్రవ్వుకొనడమేగాక ఉన్నవారు తక్కువ తక్కువ లోతు చేయించుకోవలసిన అవసరాన్ని గ్రామస్థులకు వాక్రుచెప్పారు. అవసరమున్న వారు సంతుల పీడ బుడాలు ప్రభుత్వం మండి పాడుచున్నారు.

విద్యుచ్ఛక్తి బోర్డువారి ప్రస్తుత విధానాలలో మార్పులు అవసరమని సూచిస్తూ బోర్డువారు తమ పెట్టుబడి ఖర్చులపై ఆశిస్తున్న 12 శాతం శాతం ప్రతిఫలం రైతులంతా తమ భూములపై లభించడం అరుదని అని అధిక లాభాలు ఆర్జిస్తున్న పారిశ్రామికులు చెల్లించే రాయితీ ఛార్జీలు రైతులపై వాడా వర్తింప చేయడం న్యాయమని వారు పేర్కొన్నారు.

రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ బి. కృష్ణమూర్తి నాయుడు విద్యుదీకరణకు ప్రారంభోత్సవం చేశారు. సభకు మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహించారు. సర్పంచ్ శ్రీ బి. రామయ్య వందన సమర్పణ చేశారు.

అహమ్మదాబాద్, అక్టోబరు 12: వార్తా పత్రికలపై పెద్ద వాణిజ్య సంస్థలకు గుత్తాధిపత్యంలేకుండాచేసేందుకువర్కింగ్‌జర్నలిస్టులు సహకారసంస్థలనుసెంకల్పుకుని పత్రికలను ప్రచురించాలని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ సహాయమంత్రి శ్రీ రఘునాథరెడ్డి సూచించారు.

గుజరాత్ జర్నలిస్టు సంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ యీ విషయంలో జర్నలిస్టులకు ఆర్థిక సంస్థలు, యితర సంస్థలు సహాయం చేయాలని కోరారు.

ఫ్రెంచి మాజీ ప్రధాని దలాదీర్ మృతి

పారిస్, అక్టోబరు 12 : ఫ్రెంచి మాజీ ప్రధాని ఎడ్వర్డు దలాదీర్ తన 86వ ఏట మృతిచెందినట్లు నిన్న ప్రకటించారు.

శ్రీ దలాదీర్ 1934 లోను, తిరిగి 1938 నుంచి 1940 వరకు ఫ్రెంచి ప్రధానిగా ఉన్నారు.

1938 లో మ్యూనిచ్‌లో కుదిరిన ఒప్పందానికై ఫ్రాన్స్ తరఫున ఆయన సంతకం చేశారు. 1940 వేసవిలో జర్మనీకి లొంగిపోవడానికి ఆయన నిరాకరించారు. ఆ ఏడు జూన్లోనే ఆయన్ను అరెస్టు చేసి జర్మనీకి పంపించారు. 1945 లో మిత్ర రాజ్యాల సేనలు ఆయనను విముక్తుణ్ణి చేశాయి.

ప్రజాహితాభిలాషుల సమష్టి నాయకత్వం

దేశంలో విపత్కరపరిస్థితి నివారణకు అవశ్యకం: శ్రీ కామరాజ్ ఉద్ఘాటన

తిరునల్వేలి, అక్టోబరు 12: దేశాన్ని విపత్తునుంచి కాపాడేందుకు ప్రజాహితైక తత్పరులు తమ విభేదాలు మరచి సమష్టి నాయకత్వం వహించటం అత్యావశ్యకం అని ఎస్టా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజు నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

జాతీయ విద్యార్థి తమిళ అభివృద్ధి మండలి జిల్లా మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజు, గాంధి మార్గం అవలంబించటం ద్వారా మాత్రమే దేశం నిజమైన ప్రగతి సాధించగలదన్నారు.

అధికారంలో వున్న వారు తమ పదవులను నిలబెట్టుకొనేందుకు రాజ్యాంగాన్ని అలక్ష్యం చేసి రాజ్యాంగవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబడిన పరిస్థితులను ప్రస్తావించి అక్కడ ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు అని శ్రీ కామరాజు విమర్శించారు. విపరీతంగా పెరుగుతున్న ధరలను అదుపుచేయాలనీ నిరుద్యోగాన్ని నివారించాలనీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ ఇవి జరగక పోతే దేశంలో అరాచకం ఏర్పడగలదని హెచ్చరించారు.

తమ పార్టీ కార్యకర్తల పై డి. ఎమ్. కె. ప్రభుత్వం విచక్షణారహితంగా కేసులు పెడుతూ భావప్రకటనాస్వేచ్ఛను కాలరాస్తున్నదని శ్రీ కామరాజు ఆరోపించారు.

—o:o—

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సౌకర్యాలు

రాష్ట్ర సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 12: సెడ్యూల్డు కులాల క్రైస్తవులకు మంజూరు చేసిన విద్యా సంబంధమైన మినహాయింపు సౌకర్యాల అమలులో ప్రభుత్వం వైఫల్యానికి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాలు, జాతుల సంఘం తన తీవ్ర విచారం వ్యక్తం చేసింది.

ఈ సంఘం కార్యవర్గం ఇటీవల అధ్యక్షుడు ఎం.జెరమయ్య అధ్యక్షతన సమావేశమై సెడ్యూల్డు కులాల క్రైస్తవులకు రిజర్వేషన్లు చాలా తక్కువ పరిమాణంలో ఉన్నందుకు విచారం వ్యక్తంచేసింది. ఈ కేటాయింపు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొనాలని విజ్ఞప్తి చేసింది.

గత విద్యా సంవత్సరంలో అస్థిర పరిస్థితి కారణంగా తెలంగాణా విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలను గురించి ఈ కార్యవర్గం చర్చించి, అర్హులైన విద్యార్థులకు అదనపు ఉపకార వేతనాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

రిపబ్లికన్‌పార్టీ నియమావళి సవరణ

ఖోబర్‌గాడ్ వర్గం నిర్ణయం

నాగపూర్, అక్టోబరు 12 : భారత రిపబ్లికన్‌పార్టీ (ఖోబర్‌గాడ్ వర్గం) కేంద్ర కార్యనిర్వాహక వర్గం నిన్న ఇక్కడ సమావేశమై పార్టీకి ఒక ఉపాధ్యక్షుని, ప్రధాన కార్యదర్శిగాక నలుగురు సంఘటనా కార్యదర్శులను ఏర్పాటు చేయడానికిగాను పార్టీ నియమావళిని సవరించాలని నిర్ణయించింది.

పార్టీ అధ్యక్షుని పదవీకాలం రెండు సంవత్సరాలు ఉండాలని, రెండు తడవులకన్నా ఎక్కువ సార్లు ఒకవ్యక్తి అధ్యక్షుడుగా ఉండటాన్ని అనుమతించరాదని కూడా కార్యనిర్వాహక వర్గం నిర్ణయించింది.

కార్య నిర్వాహక వర్గంలో మొత్తం 31 మంది సభ్యులు ఉండాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ ఖోబర్‌గాడ్‌ను పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని పార్టీ సర్వసభ్యమండలికి కార్యనిర్వాహక వర్గం ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

పార్టీ కోశాధికారి పదవికి శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఆంధ్రప్రదేశ్—ఎం. ఎల్. ఎ) పేరును కార్యనిర్వాహకవర్గం సిఫార్సు చేసింది.

—o:o—

కొత్తకాంగ్రెస్‌లో పి.ఎస్.పి. విలీనం

మైసూరు ప్రజాసోషలిస్టు పార్టీ ఎం. పి. సూచన

బెంగుళూరు, అక్టోబరు 12 : దేశంలో ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులను సమీకృతం చేయడానికై పి.ఎస్.పి. ని కొత్త కాంగ్రెసులో విలీనం చేయాలని మైసూరుకు చెందిన పి.ఎస్.పి. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.ఎం. కృష్ణ నేడు సూచించారు.

ఈ అంశం గురించి రాష్ట్ర పార్టీ కార్యవర్గం, శాసనసభ పార్టీ విభాగం గట్టిగా ఆలోచించాలని విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణ చెప్పారు.

వియత్నాం పైనిక్సన్ శాంతి పథకం

హానోయ్ తిరస్కృతి : ఈ పథకం పూర్తిగా మోసపూరితమైనదని ఆరోపణ

పారిస్, అక్టోబర్ 12:

వియత్నామ్‌లో శాంతిసాధనకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చేసిన ప్రతిపాదనలు మోసపూరితమైనవని, ప్రచారపు ఎత్తుగడలని పారిస్ చర్చలలో ఉత్తరవియత్నామ్ ప్రతినిధి ఆరోపించారు.

నిక్సన్ శాంతి పథకం మోసపూరితమైనదని అమెరికన్ కాంగ్రెసు సభ్యులు త్వరలో గుర్తించగలరని హానోయ్ ప్రతినిధి అన్నారు.

వియత్నాంలో యుద్ధాన్ని అంతం చేయాలని, వియత్నాం ప్రజల స్వయం నిర్ణయ హక్కును గౌరవించాలని నిక్సన్ నిజంగా కోరుతుంటే వియత్నాంగ్ చేసిన ప్రతిపాదనలకు ఆయన తప్పక సమాధానాలు చెప్పవలసి ఉన్నదని హానోయ్ ప్రతినిధి అన్నారు.

అమెరికా శాసనసభలకు జరిగే ఎన్నికలలో అమెరికన్ ఓటర్లను, మోసంచేసి ఓట్లు సంపాదించడానికి తప్ప నిక్సన్ చేసిన ప్రతిపాదనలు ఎందుకూ పనికిరావని విమర్శించారు.

వియత్నాంలోని అమెరికన్ సేనలన్నింటిని ఉపసంహరించాలన్న తలంపు నిక్సన్‌కు లేనట్లు, ఇంత వరకు జరిగిన సంఘటనలు రుజువు చేసినవని నిక్సన్ చేసిన ఇప్పటి ప్రతిపాదనలను బట్టి వియత్నాంపై తమ దురాక్రమణబాట్ యుద్ధాన్ని కొనసాగించాలని ఆయన కోరుతున్నట్లు విదిత మవుతున్నదని హానోయ్ ప్రతినిధి పేర్కొన్నారు.

అందుచేత నిక్సన్ చేసిన ప్రతిపాదనలన్నింటిని ఉత్తర వియత్నాం ప్రభుత్వం పూర్తిగా నిరాకరిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు.

అమెరికన్ 'రాకెట్' అపహరణ

ముగ్గురు వ్యక్తులకు పశ్చిమ జర్మని కోర్టుచే శిక్షలు

డ్యుస్సెల్‌డోర్ఫ్ (జర్మనీ) అక్టోబర్ 12 : అమెరికన్ విమాన స్థావరంనుంచి, ఒక అమెరికన్ 'సైడ్ విండర్ మిసైల్' అపహరించి సివియట్ యూనియన్‌కు అక్రమంగా రవాణాచేసి 8 వేల డాలర్లు సంపాదించిన నేరంపై ముగ్గురు వ్యక్తులకు పశ్చిమ జర్మనీ కోర్టు మొన్న శిక్ష విధించింది.

మాన్‌ఫ్రెడ్ రమ్మింజెర్ అనే శిల్పికి 4 సం.ల జైలు శిక్ష వేశారు ఈ దొంగతనానికి పథకం వేసినది ఇతనే. అతని సహచరులు జోసెఫ్ లోకస్మిత్‌కు 4 సంవత్సరాలు, వోల్ఫ్ తిట్మార్ కాప్పీ అనే వ్యక్తికి నాలుగు సంవత్సరాల మూడు నాసాలు శిక్షలు విధించారు.

మందుల ధర తగ్గింపు వల్ల ప్రజలకు రు. 25 కోటు ఆదా

న్యూఢిల్లీ, అక్టోబరు 12: మందుల ధరల తగ్గింపు వల్ల దేశంలోని ప్రజలకు ఏడాదికి రు. 25 కోట్లు ఆదా చేకూరినట్లు పెట్రోలియం, రసాయన ద్రవ్యాల శాఖ ఆధ్వర్యాన జరిగిన ఒక మార్కెట్ సర్వేలో తేలింది.

ఏ ప్రభుత్వానికైనా యిది తక్కువ ఫలితం కాదని అధికార వర్గాలవారు వ్యాఖ్యానించారు.

కొన్ని మందుల ధరలు 25 నుంచి 50 శాతం, మరి కొన్నిటికి 80 శాతం తగ్గాయని యీ సర్వేలో తేలింది.

గ్రీస్, నెదర్లాండ్స్, బ్రిటన్, పశ్చిమ జర్మనీల్లో అమెరికన్ అణ్వస్త్రాలు

వాషింగ్టన్, అక్టోబరు 12 : గ్రీస్, నెదర్లాండ్స్, బ్రిటన్, పశ్చిమ జర్మనీలలో అమెరికా అణ్వస్త్రాలు ఉన్నట్టు మొన్న అమెరికన్ సైనిక దళానికి చెందిన ఒకపత్రం ద్వారా మొదటిసారి వెల్లడయింది.

విదేశాలలో అమెరికన్ అణ్వస్త్రాలు ఎక్కడ ఉన్నదీరహస్య సమావేశాలలోకూడా కాంగ్రెస్‌కు చెప్పవద్దని ప్రభుత్వాధికారులకు ఉన్నతాధికారు. వారంరోజుల క్రితం ఆదేశాలు ఇచ్చారు.

1961 జనవరి 21న అప్పటి రక్షణశాఖా మంత్రి విల్బర్ ఎం. బ్రూకర్ ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించిన అంశాలు నిన్న దొరికిన పత్రంలో ఉన్నవి.

గ్రీక్ విలేఖరి ఎలియస్ డెమెట్రాకోపోలస్ కు ఇంటర్వ్యూ ఇవ్వబడింది. ఆ విలేఖరి ప్రస్తుతం వాషింగ్టన్‌లో ప్రవాసంలో ఉన్నాడు. గ్రీక్‌లో మూడేండ్ల సైనిక పాలనకు వ్యతిరేకించినందుకు ఆయన బహిష్కృతుడయ్యాడు.

కడుపుబ్బనవ్వించే మద్రాసు బస్‌కండక్టరుగా చంద్రబాబును చూడండి!
చంద్రబాబునటించిన పుస్తకము తెలుగు చిత్రం...
నటరాజన్ పిక్చర్స్
వివరిని నమ్మితి?
పూర్ణిమ తిలక్
నిర్మాత: ముత్తయ్య చెట్టియార్
దర్శకత్వం: లక్ష్మణగోదే
సంగీతం: కె.వి.మహాదేవన్
NAVRANG

విజయవంతంగా నడుస్తూంది!
విజయవాడ శ్రీనివాస గుంటూరు లిబర్టీ రాజమండ్రి శ్రీకృష్ణా
గొప్పమ్యూజికల్ హిట్!
రాజేష్ ఖన్నా
ముంతాజ్
అంజు
అరుణా ఇరాని
జీవన్ *
బంధన్
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
ఆంధ్ర-పిక్చర్స్
VIJAYA

అంధ్రా బ్యాంక్ లిమిటెడ్
హైదరాబాద్

బ్యాంక్ సిబ్బంది కోరికలు న్యాయంగా పరిష్కారం చేయడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఒక న్యాయయూర్తిని (Industrial Tribunal) నియమించింది.

న్యాయసమ్మతమైన యీ నిర్ణయం జరిగిన తర్వాత కూడా బ్యాంకు సిబ్బంది తమ ఆందోళన మానలేదు. ఇప్పటికే దాదాపు ఏడు వారాలుగా అక్రమమైన యీ ఉద్యమం బ్యాంకుయొక్కకొన్ని ఆఫీసుల్లో జరుగుతోంది. అక్కడి కాతాదార్లు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. తాము సాగిస్తున్న ఆందోళన అక్రమమనీ, యే విధంగాను సమర్థించడానికి వీలులేనిదనీ మా సిబ్బంది (వర్క్ మెన్) గురించి బ్యాంకులో సాధారణ పరిస్థితులు తేవడానికి సహకరిస్తారని నమ్మకంతో మేనేజిమెంటు ఇంతవరకూ చాలా ఓర్పు వహించి ఎలాంటి చర్యలూ తీసుకోకుండా చూసింది. కాని మేనేజిమెంటు చూపిన యీ నిగ్రహం సిబ్బందిలో యెట్టి మార్పూ తెచ్చినట్లు కనిపడటం లేదు.

ఇలాంటి పరిస్థితులను యే మేనేజిమెంటు సహింపగలదు? ఇప్పటికైనా తాము అనుసరించే విధానం చట్ట విరుద్ధమని గ్రహించి, మా సంస్థకు వెన్నెముకలాంటి మా కాతాదార్లకూ, డిపాజిటర్లకూ యిబ్బంది కలుగజేయటం మానుకొని మా సిబ్బంది (వర్క్ మెన్) తమ అక్రమమైన పథకాలను నిర్వర్తించడం ప్రారంభిస్తారని ఆశిస్తున్నాము.

సాధారణ పరిస్థితులు తిరిగి త్వరలోనే రాగలవనీ అంతవరకూ మేనేజిమెంటుతో సహకరించవలెనని, మా కాతాదారులను తిరిగి ప్రార్థించుచున్నాము.

'చదువులోనూ ఆటలోనూ ఆమె నేర్పు గలది!'

కొన్నాళ్లకు ముందు చదువులో గాని ఆటలో గాని ఆమెకు ఉత్సాహము వుండ లేదు. ఆమెను డాక్టరు దగ్గరకు తీసుకు వెళ్లాం. ఆమెకు వొంట్లో ఏమీ లేదనీ, ఎక్కువ పోషణ అవసరమనీ ఆయన చెప్పారు. దానికోసం ఆమెకు రోజూ హార్లిక్స్ ఇవ్వాలని ఆయన సలహా యిచ్చారు.

హార్లిక్స్ ఆమెలో అద్భుతకరమైన మార్పును తెచ్చింది. ఆమె మళ్లీ శక్తి ఉత్సాహములతో చురుకుగా వుంది. చదువులో కూడ మంచి ప్రగతిని చెందింది.

హార్లిక్స్ అద్భుతంగా పనిచేస్తుంది

పెరిగే పిల్లలకు చదువుకు, ఆటకు కావలసిన అదనపు శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. డాక్టర్లు పిల్లలకు హార్లిక్స్‌ను సిఫార్సు చేస్తారు. ఎందుకంటే, అది వారికి దృఢత్వాన్నీ బలాన్నీ యిస్తుంది. ఆరోగ్యకరమైన, రుచి అయిన హార్లిక్స్ రోజూ త్రాగుటకు మీ పిల్ల ఎంతో సంతోషపడుతుంది! మీకూ అది ఎంతో నచ్చుతుంది!

పూర్తి మీగడగల పాలతో గోధుమ పిండి, మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారములు నేర్పి తయారు చేయబడినది హార్లిక్స్.

హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

'హార్లిక్స్' రెజిస్టర్ చేయబడిన ట్రేడ్ మార్క్

ML-1236

అందుకో దగిందే సుమా!

మీ రూపాయి ఒక మంచి కార్యానికి సహాయపడనీయండి - అదే మీకు అదృష్టం తెచ్చేందుకు కూడా సహాయపడవచ్చు!

ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్
XIII వ రాఫిల్ అందజేయు

మొదటి బహుమతి రు. 2,50,000

(విడుదల చేయబడిన అన్ని సీరీస్‌లకు సమానమైనది)

1	రెండవ	బహుమతి	...	రు. 25,000	ఒక్కొక్క సీరీసులోను
1	మూడవ	బహుమతి	...	రు. 5,000	ఒక్కొక్క సీరీసులోను
40	నాలుగవ	బహుమతులు	...	రు. 500	ఒక్కొక్క సీరీసులోను
500	అయిదవ	బహుమతులు	...	రు. 100	ఒక్కొక్క సీరీసులోను

ఒక టిక్కెట్టు ఒక రూపాయి మాత్రమే

I వ బహుమతి లభించు టిక్కెట్ అమ్మకందారునకు XIV రాఫిల్ తాలూకు 25,000 టిక్కెట్లు బోనసుగా చెల్లించబడును.

100 టిక్కెట్ల విలువ రు. 75 మాత్రమే. టిక్కెట్ల విలువ ముందే చెల్లించవలెను

అమ్మకపుదార్లకు బహుమతులు

అత్యధిక సంఖ్యలో టిక్కెట్లు అమ్మినవారికి ఈ దిగువ బహుమతులు యివ్వబడును.

I బహుమతి XIV వ రాఫిల్ 2,000 టిక్కెట్లు. II బహుమతి XIV వ రాఫిల్ 1,500 టిక్కెట్లు
III బహుమతి XIV వ రాఫిల్ 500 టిక్కెట్లు

డ్రా తేది: 15-11-1970

ఏజంట్లు తమ టిక్కెట్లను ముందుగా పొమ్ము చెల్లించి ఈ దిగువ చిరునామా నుండి పొందవచ్చును.

గౌరవ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి,
నెం. B-5-8-51, అమ్మ భవన్, పత్తే సుల్తాన్ వీధి, నాంపల్లి, హైదరాబాద్-1.

తంతి: "WELFARE" ఫోన్: 56004 కార్యదర్శి: వి. హరి ప్రసాద్, గౌరవ కార్యదర్శి.

సౌభాగ్యము మరియు అభ్యుదయం * ఆంధ్ర ప్రదేశ్ సంక్షేమ నిధి ఉద్యోగులు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226